ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ శనివారం । 23 ఆగస్టు 2025 । ■ 12 పేజీలు

8



### క్షేత్రస్థాయిలో సందర్శించాలి
## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి అర్హులందరికీ సం క్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పైలట్ ప్రజావాణి - ప్రజా ఫిర్యాదుల బహిరంగ విచారణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడా రు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వ పదేళ్ల కాలంలో పేదలు రేషన్ కార్డుల కోసం నిరీక్షించారని, అనేక మంది రైతులకు రుణ మాఫీ కాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరు స్తుందన్నారు.

# గోండు గూడెం.. గుండెను తట్టిన మీనాక్షి నటరాజన్

- ఏఐసీసీ ఇంచార్జీ ఆకస్మిక పర్యటనతో కాంగ్రెస్‌లో అలజడి
- బిత్తరబోయిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు
- హంగు, ఆర్భాటం లేకుండా.. సాదాసీదాగా కార్యకర్తగా ఆదివాసీ గూడెం సందర్శన
- సమాకా గ్రామంలో ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా..!
- గ్రామంలో శ్రమదానం
- పథకాలు అందని వారితో కలిసి వెళ్లి ప్రజావాణి
- ప్రజా ఫిర్యాదుల బహిరంగ విచారణ
- క్షేత్రస్థాయి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మీనాక్షి నటరాజన్..

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

మీనాక్షి నటరాజన్.. నిరాడంబరతకు ఆమె నిలువెత్తు నిదర్శనం.. అఖిల భారత కాంగ్రెస్ నాయకురాలైన ఆమె తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జిగా వ్యవహరిస్తున్నారు.. అయినా ఓ సాధారణ కార్యకర్తగానే తనకు తాను భావిస్తారు. సాధారణ దుస్తుల్లో కనిపించే గొప్ప గాందేయవాది.. ప్రజలతో మమేకమై పార్టీ పటిష్టతకు రేయింబగళ్లు శ్రమించే నాయకురాలు.. ఉన్నట్టుండి ఎవరికి సమాచారం ఇవ్వకుండా, ఎవరీ సహాయం ఆశించకుండా శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. ఎలాంటి ఆర్భాటంలేకుండా జిల్లాకు వచ్చిన ఆమె కాంగ్రెస్ నాయకులను అయోమయంలో పడేశారు. ఆదిలాబాద్ నుంచి నేరుగా ఇంద్రవెల్లి మండలంలోని సమాకా గ్రామానికి చేరుకొన్న మీనాక్షి నటరాజన్ గ్రామస్థులతో మమేకమై ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరుపై గ్రామస్థులతో చర్చించారు. తనతో పాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 40మంది సభ్యులు గల ఆర్.టి.ఐ బృందం కూడ పథకాల అమలు తీరు, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలను ఆరా తీశారు.







12

## ఏసీబీ వలలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్

- గిఫ్ట్ డీడ్ కోసం 5వేలు డిమాండ్
- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ
- గతంలో పట్టుబడినా మారని తీరు



10



## భక్తిశ్రద్ధలతో బసవన్నల పండుగ

- సంప్రదాయబద్ధంగా పూజలు చేసిన రైతన్నలు
- ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు.. ప్రత్యేక నైవేద్యాల సమర్పణ
- నేడు తాంసిలో అధికారికంగా పొలాల పండుగ

### ప్రజా సంక్షేమమే
## రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి గడ్డం వివేకానంద
- వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

2



12




### జీవో 49 శాశ్వత
## రద్దుకు పోరాటం

- దీక్ష విరమించిన ఎమ్మెల్యే పాల్వాయి
- కాగజ్‌నగర్ బంద్ ప్రశాంతం..

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మంత్రి వివేక్
- కాళేశ్వరం బ్యాక్ వాటర్ రాకుండా చర్యలు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..







**మంచిర్యాల, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద మంచిర్యాల జిల్లాలోని కోటపల్లి, చెన్నూరు, భీమారం మండలాలలో పర్యటించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్టపోయిన రైతుల పంటల పై సర్వే నిర్వహించి న్యాయం చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కరకట్టల నుంచి వరదలను నియంత్రించే విధంగా బ్యాక్ వాటర్ రాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలాలలో సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా పనుల జాతరలో భాగంగా అంగన్వాడి భవనాలకు భూమి పూజ నిర్వహించారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రజల సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు.



చెన్నూర్ నియోజకవర్గంలో భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంటల వివరాలను సర్వే చేయించి ఎంక్వైరీ కమిషన్ ఏర్పాటుకు కృషిచేసి రైతులకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలోని కోటపల్లి, దేవుల వాడ, గ్రామాల్లో శుక్రవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పర్యటించారు. దేవులవాడ గ్రామంలో సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. కొల్లూరు గ్రామంలో పనుల జాతరలో భాగంగా అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కరకట్టల నుండి వరదలను నియంత్రించేందుకు చర్యలు చేపడతామన్నారు. బ్యాక్ వాటర్ తో సమీప ప్రాంతాల పంటలకు ఇబ్బందులు తలెత్తకుండా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలో రూ.20 లక్షల వ్యయంతో పంచాయతీ భవనాలను, రూ.12 లక్షల వ్యయంతో అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు. చెన్నూరు మండలం సుందర శాల గ్రామంలో భారీ వర్షాలకు నష్టపోయిన పంటలపై వివరాలు సేకరించి రైతులకు న్యాయం చేస్తామన్నారు. అదే విధంగా రూ.2 కోట్లతో డిగ్రీ కళాశాల మంజూరు చేసే విధంగా చూస్తామన్నారు. రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించారన్నారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాల కల్పన దిశగా అభివృద్ధి కొనసాగుతుందన్నారు. లంబడి పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు రూ.8.50లతో నిర్మించిన కాంపౌండ్, రూ.20 లక్షల నిధులతో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామంలో సోలార్ హైమాక్స్ విద్యుద్దీకరణకు ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఇంటికి త్రాగు నీటిని అందించేందుకు మిషన్ భగీరథ పథకం ద్వారా కుళాయిలను ఏర్పాటు చేసే విధంగా చూస్తామన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో పనుల జాతరలో భాగంగా రూ.50 లక్షల నిధులతో అన్ని గ్రామాలలో సిసి రోడ్లు, మురుగునీటి వ్యవస్థ, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ఉపాధి హామీ పథకం అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళిక స్పందించారన్నారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి నిర్మాణ దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో 25 శాతం పనులు పూర్తి అయినట్లు తెలిపారు. నిబంధన ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేసుకోవాలని అన్నారు. బిల్లుల మంజూరులో జాప్యం జరగకుండా అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి బిల్లులు చెల్లిస్తారన్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా 2 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధిదారులకు అందిస్తారన్నారు. ప్రభుత్వం జిల్లాలో అర్హులైన లబ్ధిదారుల కొందరికి రేషన్ కార్డులు అందించే విధంగా కృషి చేస్తుందన్నారు. జైపూర్ మండల కేంద్రంలో రూ. మూడు లక్షల నిధులతో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, భీమారం మండల కేంద్రంలో రూ.12 లక్షల నిధులతో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వనమహోత్సవంలో పాల్గొని అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## ఆడవాళ్లు మీకు జోహార్లు

### ఉచిత ప్రయాణాన్ని ఎలా ఉపయోగిస్తున్నారో

**ముథోల్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

బస్సు ప్రయాణం చేస్తూ, ఆండ్రాయిడ్ మొబైల్స్ ఉన్న పలు టవురు తమ మొబైల్ ఫోన్లు పట్టుకొని పాటలు వినడం, లేదా చేరుకునే గమ్యం వచ్చే వరకు సినిమా చూడడం లాంటి సంఘటనలు తరచూ ప్రయాణంలో చూస్తూనే ఉంటాం. ఇందుకు విరుద్ధంగా ఆండ్రాయిడ్ మొబైల్స్ లేని మహిళలు తమ ఊరు వచ్చేవరకు కొత్తిమీర తెంచుకుంటూ వెళ్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ముథోల్ నియోజకవర్గం కుభీర్ మండల కేంద్రంలో వరసంతకు హాజరైన మహిళలు తిరిగి ఇంటి ముఖం పట్టే క్రమంలో, సంతలో తీసుకున్న కొత్తిమీరను బస్సులో తుంచుకుంటూ వెళ్తున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. మహాలక్ష్మి పథకం అమలైన నుండి బస్సులలో గొడవలు లాంటి ఘటనలు చూసి ఉంటాం. కానీ ఇందుకు విరుద్ధంగా ఇలాంటి వీడియో చూడడంతో నెటిజన్స్ అబ్బా..! బస్సులో కూడా వంటింటి పని చేసుకోవచ్చు అంటూ పోస్టులు చేస్తున్నారు.

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

**తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్**



**జన్నారం, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులకు విద్యను దూరం చేసే ఆలోచనలను మానుకోవాలని పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని టిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాన రహదారిపై విద్యార్థులతో కలిసి రాస్తారోకో చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగంలో మార్పు తీసుకొచ్చి ఆలోచనలు తెలంగాణ ప్రభుత్వం ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ లలో కోత విధించే ఆలోచన విరమించుకోవాలన్నారు. విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే విద్యార్థులకు ఏదో న్యాయం చేస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల పట్ల సిఎం రేవంత్ రెడ్డి సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు.. అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పిన సీఎం ఇప్పటివరకు రాష్ట్రంలో ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో వివరించాలన్నారు. ఉద్యోగాలు ఇవ్వడం కాదు కదా విద్యార్థులను విద్యకు దూరం చేసే ఆలోచనలో రేవంత్ రెడ్డి పేద విద్యార్థులకు ఎంతగానో అండగా ఉన్నా ఫీజు రియంబర్స్మెంట్ ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల కోసం విద్యను అందించుటకు ఆలోచించి తీసుకున్న నిర్ణయం ఫీజు రియంబర్స్మెంట్ ఈ పథకం ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుండా విద్యను అభ్యసిస్తున్నారు. ఇలాంటి పథకంపై ఈ ప్రభుత్వం విద్యార్థులను విద్యకు దూరం చేయాలనే ఆలోచనతో 50% పాస్ అవ్వాలి 75% హాజరు శాతం ఉండాలని కొత్త నిబంధన తీసుకొచ్చి ఆలోచనలు సర్కారు ఆలోచిస్తుంది ఈ నిబంధన వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులకు ఎంతగానో అన్యాయం జరుగుతుంది ఈ ఆలోచనను వెంటనే విరమించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు విడుదల చేయకుండా 8000 కోట్ల బకాయిలు పెండింగ్‌లోఉన్నాయన్నారు. గురుకులాలూ, కేజీబీవీలు ప్రభుత్వ పాఠశాలలో క్రమం తప్పకుండా ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటు చేసుకుంటున్నప్పటికీ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. ఒకవైపు ఫీజు ప్రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించడంతోపాటు విద్యారంగాన్ని చక్కదిద్దాలన్నారు. ప్రభుత్వ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ప్రభుత్వం ఈ డిమాండ్లు పరిష్కరించని పక్షంలో టిఎస్‌యు విద్యార్థి సంఘం తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. బద్రీ నాయక్, విద్యార్థి సంఘ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్కీ లాటరీలు నిర్వహిస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్



**ఆసిఫాబాద్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

గణేష్ నవరాత్రి ఉత్సవాల పేరిట లక్కీ లాటరీలు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ హెచ్చరించారు. రాష్ట్రంలో లక్కీ లాటరీ, లక్కీ డ్రా విధానం నిషేధంలో ఉందని, జిల్లాలో గణేష్ మండపాల నిర్వాహకులు లక్కీ లాటరీ, లక్కీ డ్రా పేరిట అమాయక ప్రజలను మోసం చేసి.. డబ్బులు వసూలు చేసే వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పండుగను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ కోరారు.

## 50 బైక్ సైలెన్సర్లు ధ్వంసం చేసిన ఏఎస్పీ

**వాంకిడి, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

వాంకిడి టోల్ ప్లాజా వద్ద పోలీసులు శబ్ద కాలుష్యానికి కారణమయ్యే 50 మోడిఫైడ్ బైక్ సైలెన్సర్లను శుక్రవారం రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. వీటి విలువ రూ. 5 లక్షలకు పైగా ఉంటుందని ఏఎస్పీ చిత్తరంజన్ తెలిపారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం కంపెనీలు ఇచ్చే సైలెన్సర్లనే వాడాలని సూచించారు.

# జిల్లాలో సైబర్ వారియర్స్ పోరాటం



## వారం రోజుల్లో 14 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ
## వారియర్స్‌కు టీ షర్ట్ పంపిణీ చేసిన
## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్న సందర్భంలో ప్రతి జిల్లాలో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్లో ఒక సైబర్ వారియర్‌ను కేటాయించి ప్రత్యేకంగా సైబర్ పై పోరాటాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో 19 పోలీస్ స్టేషన్లలో సైబర్ విధులు నిర్వహిస్తున్న సైబర్ వారియర్స్‌కు ప్రత్యేకంగా టీ షర్ట్స్ ను అందజేసి ప్రోత్సహించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో సైబర్ వారియర్ ను గుర్తించే విధంగా హైదరాబాద్ నుండి సైబర్ సెక్యూరిటీ బ్యూరో వారు ప్రత్యేకంగా తయారు చేయించి జిల్లాకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలంటే అవగాహన తప్పనిసరి అని, గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి అవగాహన సదస్సులు పోలీసు మీకోసం సదస్సులు ఏర్పాటు చేసి యువతకు, ప్రజలకు ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఉపయోగిస్తున్న పద్ధతులను సవివరంగా ఎప్పటికప్పుడు వివరించాలని సూచించారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్ కు సంప్రదించాలని తెలియజేయాలన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వం ద్వారా నిర్వహించబడుతున్న cybercrime.gov.in అనే వెబ్‌సైట్‌లో ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ముఖ్యంగా పోలీసు సిబ్బంది ప్రస్తుత సమాజంలో ఉన్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, పోలీసు వ్యవస్థలో అందించబడిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని కేసుల చేతనను, దర్యాప్తును కొనసాగించి నేరస్థులను పట్టుకోవాలని సూచించారు. బాధితులకు వీలైనంత త్వరగా సరైన న్యాయం అందించినప్పుడు పోలీసు వ్యవస్థపై ఉన్న గౌరవం మరింత పెరుగుతుందని సూచించారు. పోలీస్ స్టేషన్లో వచ్చిన ఫిర్యాదుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వారి ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన దర్యాప్తులను చేసి కేసులను ఛేదించాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో నకిలీ జాబ్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని అత్యాశతో ప్రజలు యువత నిరుద్యోగులు మోసపోతున్నారనే విషయాన్ని గ్రహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ డి.ఎస్.పి హసీబుల్లా, ఏఎస్ఐ సురేందర్, సైబర్ సిబ్బంది సంతోష్, ఏసుదాస్, శివ సాయి, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

**వారంలో నమోదైన సైబర్ నేరాల వివరాలు...**

మొత్తం 14 ఫిర్యాదులు అంతగా అందులో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి. నేరడిగొండలో బాధితునికి లాటరీలో డబ్బులు వచ్చిందని రూ.18 వేల జీఎస్టీ కడితే లక్ష రూపాయలు వస్తాయని చెప్పి మోసం చేసిన ఘటన ఫిర్యాదు ద్వారా వెలుగులోకి వచ్చింది. మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని బాధితురాలు ఇంస్టాగ్రామ్‌లో ఆభరణాలు ఖరీదు చేసి వాట్సప్ ద్వారా తాము చేసిన ఆర్డర్ల ట్రాకింగ్ చేయవచ్చు అని మోసపోవడం జరిగిందని ఫిర్యాదు అందింది. అనవసర లింకులను ఓపెన్ చేయడం వల్ల తెలియని అప్లికేషన్లు మొబైల్ లో డౌన్లోడ్ అయి, వ్యక్తిగత సమాచారాన్ని చోరీ చేసే అవకాశం ఉన్నందున పట్టణంలో ఒక ఫిర్యాదు నమోదైంది. ఇంద్రవెల్లిలో ఉద్యోగం నెలకు లక్షల సంపాదించవచ్చని నమ్మబలికి, బాధితుని వద్ద నుండి రూ.70వేలను తస్కరించడంతో ఫిర్యాదు అందింది. అకౌంట్ నుండి సైబర్ నేరగాళ్లు రూ.23 వేలను తిరస్కరించగా ఫిర్యాదు అందింది.



# కన్నీటిపర్యంతమైన తరోడ

**ముథోల్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండలంలోని తరోడ గ్రామానికి చెందిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ జవాన్ లక్ష్మి ఈశ్వర్ ప్రసాద్ (25) అనే యువకుడు ప్రమాదవశాత్తు ఆగ్రా దగ్గరలో ఉన్న జలపాతంలో పడి మృతి చెందాడు. దీంతో జవాన్ స్వగ్రామమైన తరోడ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎయిర్ ఫోర్స్ జవాన్‌గా పనిచేస్తూ, సెలవుల్లో స్వగ్రామానికి వచ్చినప్పుడు అందరితో కలుపుకోలుగా ఉండేవాడు. ఒకేసారి పిడుగు లాంటి వార్త వినిపించడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు, స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు. తల్లిదండ్రులు ఆరుకాలం వ్యవసాయం చేసుకుంటూ పిల్లలను చదివించారు. అయితే ఇంటికి పెద్ద దిక్కు అయినా పెద్ద కుమారుడు లక్ష్మి ఈశ్వరప్రసాద్ మృతి చెందడంతో తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. పిల్లల చదువు కోసం నిరంతరం వ్యవసాయ చేనులో కూరగాయల సాగులో ఆదర్శ రైతుగా తల్లిదండ్రులు సిలారం విజయలక్ష్మి, గంగాధర్ నిలిచారు. ఇప్పటికే కూతురు ఇండిగో ఎయిర్లైన్స్ లో ఉధ్యోగి గా పనిచేస్తున్నారు. చిన్న కుమారుడు చదువుకుంటున్నాడు. అయితే పెద్ద కుమారుడైన ఈశ్వర్ ప్రసాద్ ఎయిర్ ఫోర్స్ జవాన్‌గా పనిచేస్తు, ఈశ్వర్ ప్రసాద్ ప్రమాదవశాత్తు జలపాతంలో పడి మృతి చెందటంతో కుటుంబ సభ్యులు రోదనలు అందరినీ కంటతడి పెట్టించాయి.

# ఘనంగా పొలాల అమావాస్య పండుగ

**ముథోల్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం పొలాల అమావాస్య పండుగను నిర్వహించారు. ఆరుగాలంరైతన్నలుకు నేస్తాలు అయిన బసవన్నలను శుభ్రంగా కడికి అందంగా ముస్తాబు చేశారు. డప్పుచప్పుళ్ల నడుమ ఊరేగింపుగా తీసుకెల్లి హనుమాన్ ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. అనంతరం బసవన్నలకు పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. ఎడ్లు లేని రైతులు మట్టి ఎడ్ల ప్రతిమలకు పూజలు చేశారు. ప్రతి ఇంట్లో పిండి



వంటలతో వంటకాలతో భోజనం చేశారు.



# బ్యాంకు ఆడిట్ నివేదిక తర్వాతనే నష్టం అంచనా

## ప్రత్యేక బృందాలతో కేసు దర్యాప్తు ముమ్మరం
## బ్యాంకు క్యాషియర్ కోసం గాలింపు
## మంచిర్యాల జిల్లా డీసీపీ భాస్కర్

**చెన్నూర్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

బ్యాంకు ప్రత్యేక అధికారుల ఆడిట్ నివేదిక అనంతరం నష్టాన్ని పూర్తిగా అంచనా వేయొచ్చని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో గల ఎస్బిఐ బ్రాంచ్ బ్యాంకులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు సంబంధించిన తాకట్టు పెట్టిన బంగారం మరియు నగదు భారీగా మాయం కావడంతో మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బ్యాంకు ప్రత్యేక అధికారుల బృందం ఆధ్వర్యంలో ఆడిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆడిట్ అధికారులు ఇచ్చిన నివేదిక అనంతరం నష్టాన్ని కరెక్టుగా అంచనా వేయవచ్చని అని తెలిపారు. బ్యాంకులో పనిచేస్తున్న సిబ్బందిపై అనుమానాలు ఉన్నాయని ఆ కోణంలో విచారణ జరుగుతుందని త్వరలోనే నిందితున్ని పట్టుకుంటామని ఆయన తెలిపారు. ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ రోజు కానీ లేదా రేపటి వరకు ఆడిట్ పూర్తవుతుందని ఆయన అన్నారు. బ్యాంకులో పని చేస్తున్న సిబ్బంది ముఖ్యంగా క్యాషియర్‌పై అనుమానాలు ఉన్నాయని, ప్రస్తుతానికి క్యాషియర్ అందుబాటులో లేడని ఆయన తెలిపారు. ఆయన కోసం గాలింపు చర్యలు చేస్తున్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తును ముమ్మరం చేశామని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఏసీపీ భాస్కర్ పేర్కొన్నారు. ప్రస్తుతం బ్యాంకు అధికారులు అడిట్ నిర్వహిస్తున్నారని, అడిట్ తర్వాత వివరాలు వెల్లడవుతాయన్నారు. ఏమైనప్పటికీ చెన్నూరు పట్టణ బ్యాంకులో జరిగిన భారీ మోసం సెన్సేషనల్‌గా మారింది.

# రైతులకు ఉపయోగకరమైన పనులు చేపట్టాలి



## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

జాతీయ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) కింద రైతులకు, కూలీలకు ఉపయోగకరమైన పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నిర్మల్ గ్రామీణ మండలం డ్యాంగాపూర్‌లో నిర్వహించిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఈజీఎస్ నిధులతో నిర్మించిన పశువుల పాకను లబ్ధిదారులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ ఉపాధి హామీ పనుల్లో రైతులకు ఉపయోగపడే గొర్రెలు, పశువుల పాకలు, పౌల్ట్రీ, పొలంబాటలు వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ స్థాయిలో ప్రజలకు ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో 100% అక్షరాస్యత సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం వచ్చేటట్లు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో వాలంటీర్లను నియమించి అక్షరాస్యతను పెంపొందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అనంతరం 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కూలీలను ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్న కళ్యాణి, ఎంపీడీవో గజానన్, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

## ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్

**నిర్మల్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ సర్వీసుల్లో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారు చేస్తున్న పోరాటానికి ఆమ్ ఆద్మీ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వ నుండి రావలసిన అన్ని రకాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారి ఆరోగ్య సంక్షేమానికి నిధులు కేటాయించాలని వృద్ధాప్యంలో ఉన్న వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ పొందినప్పటికీ వారికి ప్రభుత్వం పరంగా రావలసిన నిధులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి న్యాయం చేయలేక పోతే ఆమ్ ఆద్మీ పార్టీ వారికి అండగా పోరాటం చేస్తుందన్నారు.



# ఏసీబీ వలలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్






- గిఫ్ట్ డీడ్ కోసం రూ.5వేలు లంచం డిమాండ్
- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు
- గతంలోనూ పట్టుబడినా మారని తీరు..
- ఏసీబీ దాడిలో జైలుకెళ్లడం ఇది రెండవసారి
- కరీంనగర్ ఏసీబీ కోర్టుకు తరలింపు
- ఎవరైనా లంచం అడిగితే సమాచారం ఇవ్వండి
- ఏసీబీ డీఎస్పీ మధు వెల్లడి

**ఆదిలాబాద్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

లంచం లేనిదే ఏ పని చేయం అన్నట్లుగా కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారు. ఏసీబీకి చిక్కి జైలుకు వెళ్లొచ్చిన సరే కొందరి బుద్ధులు మాత్రం మారడంలేదు. అదే పనిగా లంచం తీసుకుంటూ పనులు చేస్తున్నారు. తాజాగా జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఓ సబ్ రిజిస్టర్ టూ అధికారి ఏసీబీకి చిక్కారు. రూ.5 వేలు లంచం తీసుకుంటూ పట్టుబట్టారు. శుక్రవారం కార్యాలయంలో ఏం జరుగుతుందోనని కార్యాలయ సిబ్బంది కొంత మంది అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఏసీబీ డీఎస్పీ మధు ఆధ్వర్యంలో అధికారులు లంచం తీసుకుంటుండగా జాయింట్ రిజిస్ట్రర్ టూ కే. శ్రీనివాస్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. సిలికన్ పరీక్ష నిర్వహించి పాజిటివ్ రావడంతో అరెస్టు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టుకు తరలించారు. కాగా ఈయన ఇదివరకే నిజామాబాద్‌లో పని చేసినప్పుడు రిజిస్ట్రేషన్ విషయంలో లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుపడ్డాడు. అప్పుడు జైలుకు వెళ్ళొచ్చాడు. తాజాగా మళ్ళీ అదేపనితనం చూపించి మళ్ళీ జైలుకెళ్తున్నాడు. ఏసీబీ డిఎస్పీ మధు తెలిపిన వివరాల మేరకు.. బేల మండలం సిర్సన్నకు చెందిన మన్సుర్ ఖాన్ పటాన్ తన భార్య గౌసియ బేగం పేరున ఉన్న ఇంటిని తనపై గిఫ్ట్ డిడ్ కోసం ఈనెల 19న ముదస్సిర్ షా అనే డాక్యుమెంట్ రైటర్ పత్రాలు తయారు చేశారు. 20న దాన్ని జాయింట్ రిజిస్ట్రారర్ వద్దకు రాగా దాన్ని పరిశీలించి 5 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుడు దానికి ఒప్పుకొని ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో 1.34 నిమిషాలకు గిఫ్ట్ డీడ్ అయిన తరువాత ఐదు వేలు ఇస్తున్న సమయంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని డీఎస్పీ తెలిపారు. కేసు విచారణ అనంతరం కే.శ్రీనివాస్ రెడ్డిని ఏసీబీ కోర్టులో హాజరు పరుచడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా తమ పని చేసేందుకు లంచం అడిగినట్లైతే వెంటనే ఏసీబీ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులు లేదా ఏసీబీని సంప్రదించాలన్నారు. లంచం తీసుకోవడం, ఇవ్వడం రెండూ నేరమేనని, అధికారులు లంచం అడిగి ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫోన్ చేయాలని సూచించారు.

# పల్లెల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం



**తాండూర్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం పనుల జాతర కార్యక్ర మాలను అధికారులు, నాయకులు నిర్వహించారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ పథకం ద్వారా పల్లెల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఉపాధి హామీ నిధులతో మంజూరైనా పశువుల పాకలు, అంగన్వాడీ, గ్రామపంచాయతీ భవనాలు నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో అనిల్ కుమార్, నాయకులు సూరం రవీందర్ రెడ్డి, ఎండీ ఈసా, మహేందర్ రావు, సిరంగి శంకర్, దామోదర్ రెడ్డి, మామిడాల రాజేశం, మోమిన్ అలీ, పుట్ట శ్రీను, సంగరావు శ్రీధర్, పీఆర్ ఏఈ సాయిలత, ఈజీఎస్ ఏపీవో నందకుమార్, ఏకేపీ ఏపీఎం శ్యామల, ఆయా గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.




### రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించాలని

## కొనసాగుతున్న దీక్షలు

**తాండూర్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీ గూడేల్లో రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివాసీలు చేస్తున్న దీక్షలకు సీపీఎం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా శుక్రవారం ఆదివాసీ నాయకులతో కలిసి తాండూర్ ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆదివాసి గూడేలకు నేటికి రవాణా సౌకర్యం లేదు, చిన్న వర్షాలకే రోడ్డు డ్యాములు మునిగిపోవడం, కొట్టుకుపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఆదివాసి గ్రామా అభివృద్ధిని ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని వాపోయారు. దీని మూలంగా అదివాసీలు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం తాండూర్ మండల కార్యదర్శి దాగం రాజారాం, నాయకులు బొల్లం రాజేశం, దుర్గం నానయ్య, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కుర్సెంగ బాబురావు, టీఏజీఎస్ మండల కన్వీనర్ బాదిరావు, ఆదివాసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి పర్యటన సందర్భంగా

## బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్

**కోటపల్లి, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

మంత్రుల పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడం పరిపాటిగా మారింది. శుక్రవారం రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ పర్యటన నేపథ్యంలో కోటపల్లి మండలం దేవరవాడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు జరిగిన పంట నష్టం సందర్శనకు మంత్రి రానుండగా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు అసంపల్లి అనిల్ , అసరెల్లి నూతన్, గడ్డి శంకర్‌ను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్ట్ , కేసులు ఎన్ని పెట్టినా బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కోసం అలుపెరుగని పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. పంట నష్టం సర్వేకు వచ్చిన మంత్రి వివేక్ నష్టపోయిన పంటలకు ఎకరానికి 50 వేల పరిహారం అందచేయాలని డిమాండ్ చేశారు.



## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పనుల జాతర

**కుభీర్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**



గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు పనుల జాతర కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఎంపీడీవో సాగర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నిర్మల్ జిల్లా కుభీర్ మండలం రంజని తాండ గిరిజన గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.9.69 లక్షలతో చేపట్టిన వ్యవసాయ క్షేత్రాలకు రోడ్డు, రూ.5.60 లక్షలతో చేపట్టిన సేద్యపు బావులను ఈజీఎస్ ఏపీవో రాథోడ్ హరిలాల్, ఎంపీ ఓ మోహన్ సింగ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ నిధుల ద్వారా ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా కింద పశువుల పాకలు గొర్రెల షెడ్లు కాంపోస్టు గుంతలు, సేద్యపు బావులు, వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే పొలం బాటలు, కోళ్ల ఫారాలు, నర్సరీల పెంపకం, జలనిధి కింద చెక్ డ్యాములు, ఊట కుంటల నిర్మాణాలు చేపట్టవచ్చని అన్నారు. అంతకు ముందు గ్రామంలో పనుల ప్రారంభం చోట రైతులు వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా అలంకరణ చేపట్టారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని గిరిజన గ్రామంలో ప్రారంభించడం గర్వించదగినదని అన్నారు.

## నాణ్యమైన విద్యను అందించేందుకు టీఎల్ఎంలు దోహదం

**మంచిర్యాల, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులకు నాణ్యమైన, సులభమైన విద్యను అందించేందుకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆదిలాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య అన్నారు. హాజీపూర్ మండలం సబ్బేపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం టీఎల్ఎం మేళాను తహసీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్‌పాండే ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఈవో మాట్లాడుతూ విద్యార్థులకు సులభమైన పద్ధతిలో , తక్కువ ఖర్చుతో, వివిధ పాఠశాలల ఆలోచన విధానాన్ని వేరే పాఠశాలలు పంచుకోవడానికి టీఎల్ఎం మేళాలు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఉత్తమ ప్రదర్శన చేసిన టీఎల్ఎంలకు బహుమతులు అందజేశారు.



ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పోటు తిరుపతిరెడ్డి, జిల్లా సెక్టోరియల్ అధికారులు చౌదరి, సత్యనారాయణ మూర్తి, విజయలక్ష్మి, సబ్బేపల్లి కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ముల్కల్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశం, దొనబండ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

### ఐజేయూ జాతీయ కార్యవర్గ

## సభ్యులుగా గాండ్ల రాజశేఖర్

**ఖానాపూర్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**



ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్(ఐజేయు) జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఖానాపూర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్, ఖానాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఐజేయూ జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్ అధ్యక్షతన జరిగిన యూనియన్ సమావేశంలో గాండ్ల రాజశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వరుసగా రెండవసారి జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన రాజశేఖర్‌ను జర్నలిస్టులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలువురు అభినందించారు.



## పొలాల పండుగలో పాల్గొన్న ఎస్సై

ముథోల్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)
ముథోల్ మండలంలోని ఎడ్‌బిడ్ తండాలో శుక్రవారం సాయంత్రం పొలాల అమావాస్య పండుగలో ముథోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్‌తో పాటు మహిళా పోలీసులు పలు పంచుకున్నారు. పోలిస బందోబస్తు లో భాగంగా గ్రామానికి వెళ్లారు. దీంతో ఎస్ఐ, మహిళా పోలీసుల కు గిరిజన సంప్రదాయ ప్రకారం మహిళలు స్వాగతం పలికారు. తాండ వాసుల కోరిక మేరకు ఎస్ఐ, మహిళా పోలీసులు పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం అందరు కలిసి మెలిసి ఉంటు పండుగలనుజరుపుకోవాలన్నారు. ఏదైన సమాచారం తెలిసిన వెంటనే పోలిసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధూమా నాయక్, భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్‌నాథ్, తాండ పెద్దలు, రైతులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## లక్షెట్టిపేట అభివృద్ధికి సహకరించండి

### నూతన కమిషనర్ విజయ్ కుమార్



లక్షెట్టిపేట, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)
లక్షెట్టిపేట పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని నూతన మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ కోరారు. శుక్రవారం ఆయన కార్యాలయానికి చేరుకున్న సందర్భంగా అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. పట్టణంలో పారిశుద్ధ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని, ప్రజల సమస్యలను నేరుగా తెలిపితే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంక్ ఖాతాదారులకు కేవైసీ అప్డేట్ తప్పనిసరి

వేమనపల్లి, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)
వేమనపల్లి మండలంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులు తమ కేవైసీని తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ వేణుగోపాల్ శుక్రవారం తెలిపారు. ఆర్బీఐ ఆదేశాల మేరకు, బ్యాంకు సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండాలంటే, ఖాతాదారులు తమ ఆధార్, పాన్ కార్డు, ఫోటోతో బ్యాంకుకు వచ్చి సెప్టెంబర్ 30వ తేదీ లోపు కేవైసీ అప్డేట్ చేసుకోవాలని ఆయన కోరారు.

## తాండ్ర(జి) దర్గాలో చోరీ

సారంగాపూర్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)
సారంగాపూర్ మండలం తాండ్ర(జి) దర్గాలో చోరీలకు పాల్పడ్డ ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ రాజేష్ మీనా శుక్రవారం తెలిపారు. ప్రధాన నిందితుడు మహమ్మద్ రహీం ప్రోత్సహించిన నాంపల్లి వెంకటేశులను అదుపులోకి తీసుకున్నారు. మహమ్మద్ జమీల్ ఫిర్యాదుతో కేసు విచారణ చేపట్టారు.



# కేజీబీవీల్లో నాణ్యమైన విద్య బోధనకు చర్యలు








నిర్మల్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)
నిర్మల్ గ్రామీణ మండలం అనంతపెట్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్ రూమ్, వంటగది, డైనింగ్‌హాల్‌ను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యుత్, తాగునీరు, బాత్రూం వంటి సదుపాయాలు సక్రమంగా వినియోగంలో ఉన్నాయా అనే అంశాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రభుత్వ కేజీబీవీల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. సమస్యలేవైనా వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించేలా పాఠశాల ప్రాంగణంలో బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ మైదానాల కోసం ల్యాండ్ లెవలింగ్ పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఈఓ పరమేశ్వర్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, తాహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, కేజీబీవీ ప్రత్యేక అధికారి శ్రీలత, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోవ లక్ష్మి ఇంట్లో వరలక్ష్మి వ్రతం



ఆసిఫాబాద్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)
శ్రావణమాసంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆసిఫాబాద్‌లోని తన నివాసంలో కుటుంబ సమేతంగా శ్రీవరలక్ష్మి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ఎమ్మెల్యే సంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమ, గాజులు, తాంబూలాలు అందజేసి గౌరవం తెలిపారు. ఆసిఫాబాద్ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, సమాజంలో సుఖసంతోషాలు,ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఈ వేడుకలో పాల్గొన్న మహిళా సోదరీ మణులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఆసిఫాబాద్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)
ఆసిఫాబాద్ పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రెబ్బన మండలానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు శుక్రవారం కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కోవ లక్ష్మి పంపిణీ చేశారు. పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందించే ఈ పథకం ద్వారా కుటుంబాలకు భరోసా కలుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం కూడా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదింటి ఆడపడుచులకు తులం బంగారం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ఆమె అన్నారు. కల్యాణ లక్ష్మి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఉపాధ్యాయులపై అదనపు కలెక్టర్ ఆగ్రహం

సిర్పూర్ (యు), ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుల తీరుపై అదనపు కలెక్టర్ దీపక్ తివారి ఆగ్రహం వ్యక్త చేశారు.మండలంలోని జిల్లా పరిషత్, ఆదర్శ పాఠశాల శుక్రవారం ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు హాజరు శాతం తక్కువగా ఉండడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకు విద్యార్థులు ఇంత తక్కువ ఉన్నరన్నారు. ఉపాధ్యాయులు హాజరు పట్టిక చూశారు. ఒక ఒక నెలలోనే ఉపాధ్యాయులు 7 నుంచి 8 లీవ్‌లు తీసుకోవడం తదితర అంశాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలల రికార్డులను పరిశీలించారు. అవి కూడాసక్రమంగా లేకపోవడంతో మండిపడ్డారు. ఇద్దరు ఉపాధ్యాయులకు మెమోలు ఇస్తామని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను తనిఖీ చేశారు. ల్యాబ్‌లను పరిశీలించారు.ఆదర్శ పాఠశాలలో ఇంకుడు గుంత నిర్మాణానికి భూమి పూజ చేశారు. తాగు నీటి సమస్యపై అదనపు కలెక్టర్‌కు వివరించారు. ఉపాధి హామీ పథకంలో బావి ఏర్పాటు చేయాలని ఎంపీడీవో కృష్ణారావును ఆదేశించారు. అంతకు ముందు పాముహాడ గ్రామాన్ని సందర్శించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 4 లక్షల నిధులతో మంజూరు చేసిన కోళ్లఫారంను ఆయన ప్రారంభించారు. చేలలోని వెళ్లడానికి తమకు దారి లేదని అదనపు కలెక్టర్‌కు గ్రామస్థులు వివరించడంతో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించాలని ఎంపీడీవో కృష్ణారావును అదనపు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుద్మేత విశ్వనాథ్‌రావు, ఎంపీడీవో కృష్ణారావు, ఎంఈవో కుద్మేత సుధాకర్ ప్రిన్సిపాల్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.





## తహసీల్దార్‌కు సన్మానం

జైనూర్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)
విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించి ఉత్తమ పురస్కార అవార్డు పొందిన జైనూరు మండల తహసీల్దార్ ఆడ బీర్షావ్ కు తన కార్యాలయ ఛాంబర్ లో శుక్రవారం సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ (సిడబ్ల్యూఎస్) సంస్థ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఉత్తమ పురస్కార్ అవార్డు రావడం ఎంతో సంతోషమని తహసీల్దార్ కు కృతజ్ఞతలు తెలిపారు. పదవి కాలంలో ఇంకా పదోన్నతులు ఉత్తమ సేవలందించి మరిన్ని ఉత్తమ అవార్డులు పొందాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి సంస్థ జైనూర్ మండల ఎఫ్ఈడబ్ల్యు హేమతే దిగాంబర్, నార్నూరు మండల ఎఫ్ఈడబ్ల్యు జివ్నె కైలాస్, దుర్వా నాగోరావు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్‌లో అగ్నిప్రమాదం

### తృటిలో తప్పిన ప్రాణాపాయం

ఆసిఫాబాద్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆదిలాబాద్ ఎక్స్ రోడ్డు వద్దగల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో శుక్రవారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైవే బైపాస్ రోడ్డులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లోని స్టోర్ రూంతో పాటు మేనేజర్ కార్యాలయంలో సాయంత్రం అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో స్థానిక సిబ్బంది భయంతో పరుగులు తీశారు. అప్పటికే ఫైర్ స్టేషన్ ఫోన్ చేయగా ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు. దీంతో భారీ ప్రమాదం తప్పింది.





### పదే పదే నేరాలకు పాల్పడినవారిపై

# గ్యాంగ్ ఫైల్ ఓపెన్ చేయాలి

**రామగుండం సీపీ అంబర్‌కిషోర్‌ఝా**

**మంచిర్యాల, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

పదే పదే నేరాలకు పాల్పడినవారిపై గ్యాంగ్ ఫైల్ ఓపెన్ చేయాలని రామగుండం సీపీ అంబర్‌కిషోర్‌ఝా అన్నారు. రామగుండం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో మంచిర్యాల జోన్, పెద్దపల్లి పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జోన్ల వారిగా స్టేషన్ డివిజన్లవారిగా పెండింగ్‌లో ఉన్న కేసుల కు సంబంధించి నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్లకు సంబంధించి ప్రస్తుత కేసులస్థితి గతులపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో అందుబాటులో ఉన్న టెక్నాలజీతో పాటు శాస్త్రీయ పద్ధతిని కూడాఅనుకరిస్తూ దర్యాప్తును చేపట్టాలని సూచించారు పెండింగ్‌లో ఉన్న కేసుల ను త్వరిగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సైబర్ క్రైం అనేది ఒక పెద్ద సమస్య అని సైబర్ క్రైంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని గంజాయి నియంత్రణ కోసం ప్రత్యేక టీంలు ఏ ర్పాటు చేయాలన్నారు. రామగుండం పోలీసు కమిషనర్ పరిధిలో 2025లో ఇప్పటి వరకు గంజాయి అక్రమ రవాణ, ప్రత్యేక నిఘా, ఇన్‌ఫర్‌మేషన్ వ్యవస్థ ఏర్పాటు చేసుకొని, పెద్దపల్లి జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్టు చేసి 157.102 కిలోల గంజాయి సీజ్ చేసి నట్లు తెలిపారు. మంచిర్యాల జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్టు, 34.541 కిలో ల గంజాయిని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కేసులలో నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన సిబ్బందికి సీపీ చేతుల మీదుగా క్యాష్ రివార్డు అందించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో ముందుగానే సమావేశం ఏర్పాటు చేయాలని శాంతిభద్రతలు తలెత్తకుండా చూడాలన్నారు.

**పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తాం...**

పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తామని సీపీ అంబర్‌కిషోర్‌ఝా అన్నారు. మంచిర్యాల జోన్ రామకృష్ణాపూర్ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తు మృతి చెందిన వెంకట్‌రెడ్డి కుటుంబానికి కుటుంబ సభ్యులకు ఆయన భద్రత చెక్కును అందజేశారు. ఎస్ఐ భార్య శ్రీలతకు భద్రత ఎక్స్‌గ్రేషియా రూపాయల 8లక్షల చెక్కును అందజేశారు. ఏసీపీ మల్లా రెడ్డి, ఏవో శ్రీనివాస్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు బోజలింగం పాల్గొన్నారు.




## ప్రాణాలు పోతున్నాయి

# వాగుపై బ్రిడ్జి నిర్మించండి

**తాండూర్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

మండలంలోని నర్సాపూర్‌లోని వాగుపై బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి దాగం రాజారం డిమాండ్‌చేశారు. శుక్రవారం బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ వాగు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పరిధిలోని సోయం లచ్చుపటేల్ గూడెంకు దారిలో ఉన్న తాత్కాలికంగా వాగుపై ఏర్పాటు చేసిన వంతెన కూలిపోయిందన్నారు. ప్రతి వర్షాకాలంలో వాగు దాటలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షకాలం వచ్చిందంటే ప్రతీ యేటా ఇబ్బందులు తప్పడం లేదని, వాగుపై బ్రిడ్జి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వాగుపై బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, రాజేశం, రాజయ్య, బాదిరావు, గంగారాం, పార్వతి రావు, వెంకటేష్,చిన్ను, మారుతి, జంగు, ఈశ్వరి, విజయ లక్ష్మి, జంగుబాయి, వినేష్, రాజు పాల్గొన్నారు.

# డాక్టర్ దేవేందర్ రెడ్డి చికిత్సకు ప్రశంసా పత్రం

**నిర్మల్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ దేవేందర్ రెడ్డి చికిత్సను గుర్తించి ఆర్మీ మేజర్ ప్రశంసా పత్రాన్ని పంపారు. వివరాల్లోకి వెళ్తే.. గత రెండు నెలల కిందట ఆర్మీ మేజర్ హైదరాబాద్ నుంచి జబల్‌పూర్‌కు బదిలీ అయ్యాడు. ఈ మేరకు తన కుటుంబంతో కలిసి నిర్మల్ మీదుగా జబల్ పూర్ వెళ్తుండగా... స్థానిక కొండాపూర్ బ్రిడ్జి వద్ద ప్రమాదం జరిగింది. వారిని స్థానికులు నిర్మల్ లోని దేవేందర్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కి తీసుకువచ్చారు. ఈ మేరకు డాక్టర్ దేవేందర్ రెడ్డి 24 గంటలు హాస్పిటల్లోనే ఉండి మేజర్ కుటుంబానికి అత్యుత్తమ చికిత్సను అందించారు. అనంతరం వారిని ఆర్మీ హాస్పిటల్ కు తరలించారు. దీంతో దేవేందర్ రెడ్డి సేవలను ఆ మేజర్ గుర్తుంచుకొని, నిర్మల్ పోలీసులకు ప్రశంసా పత్రాన్ని పంపించి, డాక్టర్‌కు అందించాలని కోరారు.దీంతో ఈ ప్రశంసా పత్రాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలోని సబ్ డివిజనల్ కార్యాలయంలో ఏఎస్పీ రాజేష్ మీనా డాక్టర్ దేవేందర్ రెడ్డికి అందజేశారు.




# తిర్యాణి బ్లాక్ అభివృద్ధి సాధించాలి



**తిర్యాణి, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా తిర్యాణి బ్లాక్‌లో అధికారులు మరింత అభివృద్ధి సాధించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో శుక్రవారం సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్య, వైద్య, ఆరోగ్య, మహిళా, శిశు సంక్షేమ, ఇంజనీరింగ్, గిరిజన సంక్షేమ, వ్యవసాయ, మిషన్ భగీరథ, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో నెలవారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన ఆయన మాట్లాడుతూ తిర్యాణి బ్లాక్‌లో వివిధ శాఖలకు సంబంధించిన పురోగతిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. గిరిజనులకు హైపర్ టెన్షన్, డయాబెటిస్, క్యాన్సర్ వంటి వ్యాధులకు చికిత్సలు అందంచాలని, ప్రతి నెల గర్భిణులకు పరీక్షలు జరిపి సరైన పోషక ఆహారాన్ని అందించాలని సూచించారు. మహిళల శిశు సంక్షేమ శాఖాధికారులు గర్భిణులు, బాలింతలకు పోషక ఆహారం అందించి వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, చిన్న పిల్లలకు క్రమం తప్పకుండా ఎత్తు, బరువు పరిశీలించి శారీరక మానసిక లోపం ఉన్న పిల్లలను గుర్తించి అవసరమైన మందులు, పౌష్టిక ఆహారం అందించి సాధారణ స్థితికి తీసుకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, ఎంపీడీవో మల్లేష్ పాల్గొన్నారు.



## కాళేశ్వరం ప్రాజెక్టు

# కథ ముగిసింది

### ఓటు దొంగతనం అన్ని పార్టీలు స్పందించాలి

### మంత్రి వివేక్ వెంకటస్వామి

**మందమర్రి, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

మాజీ సీఎం కేసీఆర్ మానస పుత్రిక పేరుతో నిర్మాణం చేపట్టిన కాళేశ్వరం పాజెక్టు కథ ము గిసిందని ఆ ప్రాజెక్టు నీటి అవసరాలు లేకుండానే 70శాతానికిపైగా పంట పండిస్తున్నారని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన గనులశాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల కోట్ల కుంభకోణం జరిగింది వాస్తవం కాదా అని ఇటీవల ఆప్రాజెక్టుకు సం బంధించి కోర్టు నివేదిక ప్రభుత్వానికి అందించారని తెలిపారు. శుక్రవారం మందమర్రిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించాల్సిఉన్న ప్రాజెక్టును సొంత నిర్ణయాలతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఈ ప్రాజెక్టును కాళేశ్వరం వద్ద కట్టారని పేర్కొన్నారు. ఆప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన మూడేళ్లలోనే పెద్ద పగుళ్లు తేలి పనికి రాకుండా పోయే స్థాయికి చేరిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణం తరువాత బ్యాక్ వాటర్‌తో పాటు చెన్నూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పంట పొలాలు మునిగిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలి పారు. ఇటీవల కురిసిన వర్షాలకు నియోజకవర్గంలో 500 ఎకరాలకు పైగా పంట నష్టపోయారని వారిని ఆదుకుంటామని తెలిపారు. కేం ద్రంలో యూరియా సరఫరా చేస్తే సక్రమంగా అందరికి అందించే చర్యలు చేపడుతామన్నారు. దేశ వ్యాప్తంగా ఓట్ల దొంగతనానికి సంబంధించి తమ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన నిర్ణయాన్ని అందరూ అభినం దిస్తున్నారని తెలిపారు. దీనిపై అన్ని పార్టీలు కూడ స్పందించాలన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి యూరియా అందజేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీక్రిష్ణ కృషి చేస్తున్నారని తెలిపారు. పని చేసే ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ప్రజలు నమ్మరనే విషయాలు ప్రతిపక్షాలు గుర్తిస్తే బాగుంటుందని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామిని మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు శుక్రవారం కలిశారు. ఓదెలు ఆరోగ్య పరిస్థితిని మంత్రి అడిగి తెలుసుకున్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్సీ దండే విఠల్

**దహెగాం, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పంట నష్టం జరిగిన దహెగాం మండలంలోని గిరవెల్లి, కర్జి, హత్తిని, చిన్న తిమ్మాపూర్ ప్రాంతాలలో ఉప్పొంగి పంటలు నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని, మీకు అండగా ప్రజా ప్రభుత్వం ఉందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. శుక్రవారం నీట మునిగిన పంటలను పరిశీలించిన ఆయన ప్రతి రైతుకు ఎకరానికి రూ.10వేలు ప్రభుత్వం నుంచి అందజేస్తామని, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కష్ణారావు కూడా పరిహారం ఇస్తామని అన్నారని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు నష్టం వివరాలు సేకరిస్తారని, ప్రలోభాలకు గురికాకుండా ప్రతి రైతుకు పరిహారం అందేలా చూడాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు. యూరియా కూడా రైతులకు అందుబాటులో ఉండేలా చూస్తానని, సమస్యలున్న రైతులు అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. మండల కేంద్రంలో కస్తూరిభ గాంధీ పాఠశాలలోని వంటశాలను, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు విద్య బోధన మరియు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు విద్యార్థులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వారు పాఠశాలకు ప్లేయింగ్ సామగ్రి, సోలార్ ప్యానెల్స్, వాటి సమస్యలను దృష్టికి తీసుకొని రాగా వెంటనే ఆయన స్పందించి సమస్యలను ఎమ్మెల్సీ దండే విఠల్ దృష్టికి తీసుకెళ్లగా అక్కడి నుండే ఉన్నత అధికారులకు ఫోన్ ద్వారా వివరించారు. వారి వెంట మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# పల్లెలు మురిసేలా.. పనుల జాతర ప్రారంభం





**ఆసిఫాబాద్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వంలోని గ్రామ పంచాయతీలలో రూ. 2,149 కోట్లతో నిర్వహిస్తున్న పనుల జాతర జిల్లాలో ప్రారంభమైంది. ఆసిఫాబాద్ మండలం అంకుశాపూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి గ్రామ పంచాయతీ భవనానికి, రూఫ్‌వాటర్ హార్వెస్టింగ్ సిస్టం (ఇంకుడుగుంత)కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఉపాధి హామీ కూలీలకు వంద రోజులపని కల్పించే లక్ష్యంతో పనుల జాతర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలోని 15 మండలాల్లోని 335 గ్రామ పంచాయతీల్లో 951 వివిధ రకాల అభివృద్ధి పనులను చేయనున్నట్లు వివరించారు. అనంతరం గ్రామ పంచాయతీ పరిధిలో వంద రోజుల పని చేసిన ఉపాధి హామీ కూలీలను సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, డీఆర్డీవో దత్తారావు, డీపీవో భిక్షపతి, డీఎల్‌పీవో ఉమర్‌హుస్సేన్, తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో మౌనిక, మల్లుబాయి,కార్యదర్శి కవిత తదితరులు పాల్గొన్నారు.
**జైనూర్ :** జైనూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో వంద రోజులుపని పూర్తి చేసిన ఉపాధి హామీ కూలీలు స్వరూప, బండారి నందాబాయిని అదనపు కలెక్టర్ దీపక్ తివారి సన్మానించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణ, జామ్నిలో ఇంకుడు గుంతలు, పశువుల కొట్టాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కుడిమెత విశ్వనాథ్‌రావు, సహకార చైర్మన్ కొడప హన్ను పటేల్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎంపీవో మోహన్, ఏపీవో నగేష్, ఈసీ అంకుష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ముకీద్ తదితరులు పాల్గొన్నారు.
**తిర్యాణి :** తిర్యాణి మండలంలో పనుల జాతరలో భాగంగా నిర్మించిన పౌల్ట్రీ షెడ్ శుక్రవారం ప్రారంభించారు. ఇంకుడు గుంతలను ప్రారంభించారు. అనంతరం వంద రోజుల పని పూర్తి చేసిన కూలీలు, దివ్యాంగ కూలీలు, పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లేష్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్, ఏపీఓ షాకీర్ ఉస్మాని, ఈసీ రజిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.
**వాంకిడి :** వాంకిడి మండలంలోని సరండి గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో ప్రవీణ్ పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అదే గ్రామ పంచాయతీలో సేంద్రీయ ఎరువుల తయారి కేంద్రంకు భూమి పూజ చేశారు. అనంతరం గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో శ్రావణ్‌కుమార్, ఈసీ మోసిన్, టీఏ నరేష్, ఎఫ్ఏ శంకర్ తదితరులు పాల్గొన్నారు.
**బెజ్జూరు :** మండల కేంద్రంలో పనుల జాతర కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గోల్కొండ గ్రామానికి చెందిన విమలకు పశువుల పాక ప్రభుత్వం ద్వారా రూ.9200 ఉపాధి హామీ నిధులతో మంజూరు చేయగా పనులను ప్రారంభించారు. పోతెపల్లి, కాటేపల్లి గ్రామాల్లో పశువుల పాకలను ప్రారంభించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమం ఏపీఓ రాజన్న, ఈసీ రజినీకాంత్, కార్యదర్శి వైకుంఠం, టీఏ రవీందర్, నాయకులు సుగుణ, ఎఫ్ఏ రవికుమార్, నాయకులు హకీం, సురేష్, శ్రీనివాస్, షణ్ముఖ, విష్ణుమూర్తి, శైలేష్, శంకర్, కుమార్, వినేష్, అఖిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.
**చింతలమానేపల్లి :** డబ్బా, బాలాజీఅనుకోడ, బాబాసాగర్, తదితర గ్రామాల్లో శుక్రవారం పనుల జాతర కార్యక్రమాన్ని ఎంపీడీవో సుధాకర్‌ఎరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డబ్బాలో నిర్మించిన 1000 పక్షుల పౌల్ట్రీ ఫార్మ్, బాలాజీ అనుకోడలో నిర్మించిన పశువుల పాక, బాబాసాగర్‌లో ఇంకుడు గుంతల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు, గ్రామస్తులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.
**కెరమెరి :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీడీవో అంజద్‌పాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 130 పనులను సుమారు రూ.2 కోట్ల అంచనాతో గుర్తించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో వంద రోజుల పని చేసిన ఉపాధి హామీ కూలీలను సన్మానించారు. కార్యక్రమంలో డీటీ సంతోష్ కుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు కలాం, మునీర్, లక్ష్మణ్, దృపతాబాయి, మోతిరాం, మల్లేషం, మునీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**జన్నారం, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
అభివృద్ధికి సూచికగా కాంగ్రెస్ ప్రభుత్వ నిలుస్తుందని జన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజఫర్ ఖాన్ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఉపాధి పనుల జాతరను శుక్రవారం జన్నారం మండలంలోని పోన్కల్ గ్రామ పంచాయతీలో వారు ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అనంతరం పలు గ్రామాల్లో పశువుల షెడ్లు అంగన్వాడి కేంద్రాలకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్, వైస్ ఛైర్మన్ పసివుల్లా ఈవో రాహుల్ కాంగ్రెస్ నాయకులు దూమల్ల రమేష్ మామిడిపల్లి గంగన్న పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం



**జన్నారం, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
ఉర్దూ ఉపాధ్యాయురాలిగా విశేష సేవలందించిన తెలంగాణ ఉర్దూ అకాడమీ ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుల అవార్డులను ప్రదానం చేసింది. ఇందులో భాగంగా జిల్లాలోని జన్నారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రజియా బేగం అవార్డు అందుకున్నారు. సందర్భంగా శుక్రవారం రజియా బేగంను జన్నారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులు ప్రజాప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల చైర్మన్ మహ్మద్ అజారుద్దీన్ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు రియాజుద్దీన్, మాజీ సర్పంచ్ నందు నాయక్ అజ్మత్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత పాటించని దుకాణాల సీజ్

**నిర్మల్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని పలు కాలనీలో నాణ్యత లేని మాంసం విక్రయిస్తున్నారన్న ఫిర్యాదుల మేరకు శుక్రవారం మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ దేవదాస్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి దుకాణాలను సీజ్ చేశారు. ఇటీవలే కొందరు చేపల మార్కెట్ వద్ద మటన్ విక్రయిస్తున్న వ్యాపారులు నాణ్యతలేని మటన్ విక్రయిస్తున్నారని మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



# పల్లెల అభివృద్ధే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

### ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్




**ముధోల్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
పల్లెల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో పనుల జాతర కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడం, అభివృద్ధిలో అంకితభావంతో ప్రజలను భాగస్వామ్యం చేయడం ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కూలీ కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరచడం, ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజుల కూలీ పని దినాలను కల్పించడం ఉపాధి హామీ పథకంలో భాగం అని తెలిపారు. ముధోల్‌లోని సాయిమాధవ్ నగర్ కాలనీలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, మురికి కాలువలను ప్రారంభించారు . ఆనంతరం ముధోల్ నుండి రువ్వి గ్రామానికి వెళ్లే రోడ్డు రైతులకు రవాణా సౌకర్యార్థం రూ.9 లక్షల నిధులతో గ్రావెల్ రోడ్డు పనులను ప్రారంభించారు. అలాగే తాసిల్దార్ కార్యాలయం నందు రూ.3 లక్షల నిధులతో పబ్లిక్ టాయిలెట్స్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. శివాజీ చౌక్ నుండి పెట్రోల్ బాంక్ వరకు సుమారు రూ. 1.5 కిలోమీటర్ల వరకు మరమ్మతుల పనులనుప్రారంభించారు. నియోజవర్గం లోని అన్ని గ్రామాలలో నెలకొన్న సమస్యలను వరకు దశలవారిగా పరిష్కరిస్తామని తెలిపారు. నియోజవర్గ అభివృద్ధి లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సుదర్శన్, పీ ఆర్ ఈఈ చందు జాదవ్,డీ ఈఈ కమలాకర్, తహసిల్దార్ శ్రీలత, ఏపీవో శిరీష రెడ్డి, సూపర్డెంట్ అశోక్, బిజేపి మండల అధ్యక్షుడు కోరి పోతన్న, బిడిసి అధ్యక్షుడు విఠల్, నాయకులు నర్సగౌడ్, సతీష్ రెడ్డి, తాటివార్ రమెష్, ముత్యం రెడ్డి, లక్ష్మి నారాయణ, ధర్మపురి సుదర్శన్, సప్పటోల్ల పోతన్న, జీవన్, మోహన్, సాయినాథ్, సంతోష్, విట్టల్ రావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

**బెల్లంపల్లి, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
ఛలో సచివాలయం కార్యక్రమానికి వెళుతున్న బీజేపీ నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టుగా చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల పడిన వర్షాలకు శిథిలావస్థకు చేరిన రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయాలని చలో సచివాలయం సేవ్ తెలంగాణ అని పిలుపునిచ్చారు. బెల్లంపల్లి మండల అధ్యక్షులు గజెల్లి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఛలో సచివాలయానికి బయలుదేరిన బెల్లంపల్లి మండల బిజెపి నాయకులను పోలీసులు అడ్డుకొని ముందస్తుగా అదుపులో తీసుకొని తాళ్లగురజాల పోలీసు స్టేషన్ తరలించారు. అరెస్టు అయినవారిలో బిజెపి మండల అధ్యక్షుడు గజెల్లి రాజ్ కుమార్ , ప్రధాన కార్యదర్షులు ముత్తే రామన్న, గాదర్ల నగేష్ కార్యదర్శి సాయి నాయకులు మహేష్ ఉన్నారు.

## నిర్మల్‌లో యువకుడు అదృశ్యం
## పోలీసులకు ఫిర్యాదు

**నిర్మల్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**



నిర్మల్ పట్టణంలోని శాంతి నగర్‌లో శుక్రవారం మధ్యాహ్నం శేఖ్ కలీం (22) అనే యువకుడు అదృశ్యమైనట్లు తెలిపారు. ఖానాపూర్ పట్టణానికి చెందిన ఈ యువకుడు నిర్మల్‌లోని తమ చిన్నమ్మ ఇంటికి వచ్చి అదృశ్యమయ్యాడు. మానసిక వికలాంగుడైన కలీం కనిపిస్తే 8179 669380, 9666320662 నంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# అధైర్యపడొద్దు.. అండగా ప్రభుత్వం

- బాధిత రైతులకు కలెక్టర్ భరోసా
- దెబ్బతిన్న పంట చేలను పరిశీలించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**తలమడుగు, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన బాధితులు అధైర్య పడొద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మండలంలోని కొత్తూరు, తలమడుగు, డోర్లీ గ్రామాల్లో పంట నష్టంను శుక్రవారం ఆయన పరిశీలించారు. పలువురు రైతులతో మాట్లాడారు. పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే ఆధారంగా బాధిత రైతులందరికీ ప్రభుత్వ పరంగా పరిహారం అందేలా చూస్తామన్నారు. అనంతరం డోర్లీ గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. అలాగే తలమడుగు ఫ్యాక్స్ కేంద్రం, గోదాంను పరిశీలించి యూరియా స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉండం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంను సందర్శించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రాజ్మొహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధి కారి శ్రీధర్ స్వామి, ఎంపీడీవో శంకర్, ఏవో ప్రమోద్రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు గణేశ్రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సామాజిక కార్యకర్త మౌనిష్ రెడ్డి తదితరులున్నారు.

**ఆది కర్మయోగి అభియాన్‌పై కలెక్టర్ సమీక్ష...**
గిరిజనుల సామాజిక మార్పు లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంపై కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం సమీక్షించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన ఆయన అమలుపై పలు సూచనలు చేశారు. అట్టడుగు స్థాయిలో నాయకత్వాన్ని పెంపొందించడం, సమాజంలో సమగ్ర పాలన వ్యవస్థ రూపొందించడం, గిరిజనుల క్రియాశీల పాత్ర పటిష్టం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని 16 బ్లాకుల్లో 150 వెనుకబడిన గ్రామాలను గుర్తించి 17 శాఖల ద్వారా ప్రభుత్వ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఐటీడీఏలో మండల, బ్లాక్ లెవెల్ స్థాయిలో సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి యాక్షన్ ప్లాన్‌ను అక్టోబర్‌లోగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇందులో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, పెసా కోఆర్డినేటర్ అర్క వసంత్‌రావు, రవీందర్ రాథోడ్, జాదవ్ గోవింద్ రావు తదితరులు పాల్గొన్నారు.





## క్షేత్రస్థాయిలో సందర్శించాలి
# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**పైలట్ ప్రజావాణిలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశం**



**ఇంద్రవెల్లి, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పైలట్ ప్రజావాణి – ప్రజా ఫిర్యాదుల బహిరంగ విచారణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడా రు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వ పదే ళ్ల కాలంలో పేదలు రేషన్ కార్డుల కోసం నిరీక్షించారని, అనేక మంది రైతులకు రుణ మాఫీ కాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. ఆధార్ కార్డుల్లో చిన్న చిన్న తప్పుల కారణంగా కొంత మంది సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారన్నారు. అధి కారులు క్షేత్రస్థాయిలో సందర్శించి అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చూ డాలన్నారు. అనంతరం ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. సంబంధిత అధి కారులతో బహిరంగ విచారణ జరిపి కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, డీఆర్డీవో రాథోడ్ రవీందర్, జెడ్పీసీఈవో జితేందర్రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ముఖడే ఉత్తం, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో భాస్కర్ తదితరులున్నారు.



## యూరియా అధికంగా వాడితే
# పంటకు తీవ్ర నష్టం

**నెన్నెల, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
ఎరువులు వేసేముందు తప్పనిసరిగా వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని బీమిని ఏడిఏ సురేఖ రైతులకు సూచించారు. యూరియా అధికంగా వాడితే పంటకు తీవ్ర నష్టం కల్గుతుందని వెల్లడించారు. శుక్రవారం మండలంలోని పలు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులకు యూరియా అధికంగా వాడవద్దని సూచించారు. ఎకరానికి 45 కిలోల బస్తా మాత్రమే వాడాలని, ఎక్కువ యూరియా వాడితే పచ్చదనం పెరిగి పంటను ఆశించే పురుగుల ఉధృతి, పురుగు మందులు ఖర్చు పెరుగుతుందని వివరించారు. తెగులు వచ్చే అవకాశం ఉంటుందని వెల్లడించారు. యూరియాతో పాటు ఇతర ఎరువులు ఏదైనా దశల వారిగా వాడితే మొక్కకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వరిలో నాటు వేసుకునే ముందు ఎకరాకు ఒక బస్తా డీఏపీ, అరబస్తా యూరియా, అరబస్తా పొటాషియం కలిపి దమ్ములు వేసుకోవాలని సూచించారు. ఏవో సృజనా ఉన్నారు.

## రోగి సహాయకురాలిపై దాడి

**ఆదిలాబాద్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని గజానంద్ ఆసుపత్రిలో రోగి సహాయకురాలిపై మరో రోగి దాడి చేసిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఆదిలాబాద్ పట్టణంలోని రామ్‌నగర్ కాలనీకి చెందిన తస్లీమ్ బేగం (50)తన కుమార్తెకు అస్వస్థత ఉండడంతో పట్టణంలోని గజానంద్ ఆసుపత్రిలో చేర్పించారు. శుక్రవారం ఉదయం ఆమె వార్డులో ఫోన్‌లో మాట్లాడుతుండగా అదే వార్డులో చికిత్స పొందుతున్న రైల్వే ఉద్యోగి విజయ్ తస్లీమ్ బేగంపై రాడుతో దాడి చేశాడు. దీంతో ఆమె తలకు తీవ్రగాయమైంది. వెంటనే ఆసుపత్రి వారు బాధితురాలికి చికిత్సలు అందించారు. కాగా దాడి చేసిన నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు.

## కొత్త మండలాల్లో
# ఎట్టకేలకు పోస్టుల భర్తీ

**ఆదిలాబాద్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
జిల్లా రెవెన్యూ విభాగంలో మరిన్ని పోస్టులు భర్తీ కానున్నాయి. కొత్తగా ప్రారంభించిన తహసీల్దార్ కార్యాలయాలకు క్యాడరెంత్ పేరిట కొత్త పోస్టులను మంజూరు చేస్తూ భూ పరిపాలన విభాగం తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. తహసీల్దార్ మొదలుకొని ఆఫీసు సబార్డినేట్ వరకు మొత్తం 38 పోస్టులను కేటాయించింది. ఇందులో కొత్తగా ఏర్పడిన సొనాల మండలానికి 12 పోస్టులను, మిగిలిన సాత్నాల, బోరజ్ మండలాలకు 13 చొప్పున కేటాయించింది. ఇందులో పది రెవెన్యూ గ్రామాలున్న మండలానికి ఇద్దరు ఆఫీసు సబార్డినేట్లను కేటాయించగా.. ఆపై గ్రామాలున్న మండలానికి ముగ్గురిని నియమించింది. జిల్లాలో ఇదివరకు 18 మండలాలు ఉండగా.. గత ఫిబ్రవరి 5న కొత్తగా మూడు మండలాలు ఏర్పాటైన సంగతి తెలిసిందే.. ఇందులో బోథ్ మండలం నుంచి సొనాల, జైనథ్ నుంచి బోరజ్, ఆదిలాబాద్ గ్రామీణం, బేల, జైనథ్ మండలాల నుంచి ఆయా గ్రామాలను చేర్చుతూ. సాత్నాల మండలం ఆవిర్భవించింది. ఈ నేపథ్యంలో పరిపాలన సౌలభ్యం కోసం ఇతర మండలాల నుంచి ఉద్యోగులను తాత్కాలిక పద్ధతిన సర్దుబాటు చేశారు. పనిచేసేది ఒకచోట.. వేతనం తీసుకునేది మరోచోట అన్న చందంగా తయారైంది అక్కడి ఉద్యోగుల పరిస్థితి. దీనికితోడు ఇపుడున్న ఉద్యోగులనే సర్దుబాటు చేయడంతో మిగిలిన ఉద్యోగులపై పనిభారం పడిందనే భావన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో కొత్తగా పోస్టులను మంజూరు చేయాలనే డిమాండ్ వినిపిస్తూ వస్తోంది. ఎటకేలకు ప్రభుత్వం పోస్టులను మంజూరు చేయడంపై రెవెన్యూ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# ఇంద్రవెల్లి పోరాట చరిత్ర గర్వకారణం

**ఇంద్రవెల్లి, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
భూమి కోసం భుక్తి కోసం పోరాడిన ఇంద్రవెల్లి అమరవీరుల పోరాట చరిత్ర ఆదిలాబాద్ జిల్లాకు గర్వకారణమని టీపీసీసీ సంవిధాన్ బచావో కమిటీ చైర్మన్ డాక్టర్ వినయ్ కుమార్, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అమరవీరుల త్యాగస్ఫూర్తిని యువతకు వివరించాలన్నారు. అలాగే సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యంపై చైతన్యపర్చడం మనందరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మెస్రం నాగ్నాథ్, విశాల్, రమేశ్ తదితరులున్నారు.



## ఇండియన్ నేవికి
# ఎంపికైన బోథ్ యువకుడు

**బోథ్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**



బోథ్ పట్టణంలోని సాయి నగర్‌కు చెందిన కొప్పుల ప్రణీత్ ఇండియన్ నేవీకి ఎన్నికయ్యాడు. ఇటీవల హైదరాబాదులో జరిగిన ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి నేవీలోని ఎస్ఆర్ఆర్ విభాగానికి ఎంపికైనట్లు తెలిపారు. కొప్పుల రాములు –కవిత దంపతుల కుమారుడైన ప్రణీత్ చిన్నప్పటి నుంచి చదువులో చురుకుగా ఉండేవాడు. నేవికి ఎంపికైన ప్రణీత్‌ను తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు.



## శ్రీలీల హాఫ్ శారీ ఫోటోషూట్



అందం, అభినయం, చలాకీతనం కలగలిపిన యంగ్ బ్యూటీ శ్రీలీల సోషల్ మీడియాలో ఫుల్ యాక్టీవ్ గా ఉంటుంది. ఈ మధ్య ఈ ముద్దుగుమ్మ చేసే ఫోటో షూట్లు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. తాజాగా హాఫ్ శారీలో శ్రీలీల పిక్స్ కుర్రాళ్లను ఫిదా చేస్తున్నాయి.హాఫ్ శారీలో శ్రీలీల ఎంతో సాంప్రదాయ బద్దంగా ముస్తాబైంది. లేత గులాబీ రంగు హాఫ్ శారీకి కాంట్రాస్ట్ గా ఉన్న ముదురు నీలం రంగు జాకెట్ ఆమె అందాన్ని మరింత పెంచింది.ఆమె నుదిటిపై చిన్న రోజ్ హెడ్ పీస్, మెడలో అందమైన నెక్లెస్, చెవులకు ఇయర్ రింగ్స్ క్లాసిక్ లుక్ ఇచ్చాయి. ఈ పిక్స్ శ్రీలీల తన ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేయగానే క్షణాల్లో వైరల్ అయ్యాయి.ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు "తెలుగింటి ఆడపిల్ల అంటే ఇలాగే ఉంటుంది," "రాణిలా ఉంది" అంటూ కామెంట్లు చేస్తున్నారు.ప్రస్తుతం శ్రీలీల టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గ దూసుకుపోతున్నారు. హిట్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుస ఆఫర్లు అందుకుంటోంది. తెలుగుతో పాటు హిందీ, తమిళ్ కూడా ఈ ముద్దుగుమ్మ తన సత్తా చాటుతోంది. తమిళ్ లో శివకార్తికేయన్ సరసన 'మదరాశి' సినిమాలో నటిస్తోంది. తెలుగులో పవన్ కళ్యాణ్ జోడీగా ఉస్తాద్ భగత్ సింగ్ లో నటిస్తోంది. అలాగే హిందీలో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషిఖ్ 3 సినిమాలో నటిస్తోంది.హీరోయిన్ గా మాత్రమే కాకుండా ఈ మధ్య స్పెషల్ సాంగ్స్ లో కూడా మెరుస్తుంది ఈ బ్యూటీ. ఇటీవలే అల్లు అర్జున్ పుష్ప2 లో 'కిస్సిక్' పాటతో దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకుంది.

## మన శంకరవరప్రసాద్ గారు



మెగాస్టార్ చిరంజీవి- అనిల్ రావిపూడి కాంబినేషన్లో తెరకెక్కుతున్న #Mega157 సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమాకు సంబంధించిన ప్రతీ అప్డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్. ఈ క్రమంలో ఈరోజు మెగాస్టార్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే ట్రీట్ ఇచ్చారు మేకర్స్. #Mega157 మూవీ ఒరిజినల్ టైటిల్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాకు "మన శంకరవరప్రసాద్ గారు" అనే టైటిల్ ని ఫిక్స్ చేశారు. చిరంజీవి అసలు పేరుతో ఈ సినిమా టైటిల్ ఉండడం అభిమానులకు మరింత ప్రత్యేకంగా మారింది. ఈ మేరకు టైటిల్ గ్లింప్స్ వీడియో వీడియోను విడుదల చేశారు. ఇందులో మెగాస్టార్ స్టైలిష్ ఎంట్రీ ఫ్యాన్స్ కి ఫుల్ జోష్ ఇస్తోంది. బ్లాక్ సూట్ లో స్టైల్ గా కారులో నుంచి దిగి.. సిగరెట్ వెలిగించి తనదైన మార్క్ స్టైల్లో మెగాస్టార్ నడుచుకుంటూ వెళ్తున్న సీన్ గూస్ బంప్స్ తెప్పించింది. 5, 6 మంది గన్మెన్లతో చిరు నడుస్తుంటే బ్యాక్ గ్రౌండ్ లో "బాస్, బాస్, బాస్" అంటూ వాయిస్ ఓవర్ అదిరిపోయింది. అలాగే చిరంజీవి "రౌడీ అల్లుడు" సినిమాలోని క్లాసిక్ సాంగ్ "లవ్ మీ మై హీరో" మ్యూజిక్ రీమిక్స్ చేసి బ్యాక్ గ్రౌండ్ లో ప్లే చేశారు. ఇది వింటేజ్ మెగాస్టార్ వైబ్స్ కలిగించింది. చివరికి వెంకీ మామ వాయిస్ ఓవర్ తో "మన శంకరవరప్రసాద్ గారు".. పండగ కి వచ్చేస్తున్నారు అంటూ వెంకీ మామ వాయిస్ ఓవర్ ఫ్యాన్స్ కి మరో స్పెషల్ ట్రీట్ లా అనిపించింది. మెగాస్టార్ మాస్ యాక్షన్, స్టైల్, కామెడీ కలయికతో హోల్ సమ్ ఎంటర్ టైనర్ గా "మన శంకరవరప్రసాద్ గారు" ఉండబోతుందని గ్లింప్స్ చూస్తే అర్థమవుతోంది. ఇందులో చిరంజీవి ఒక ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై చిరంజీవి కూతురు సుష్మిత కొణిదెల, సాహు గారపాటి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే సగం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. ఇందులో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్ గా నటిస్తున్నారు. గాడ్ ఫాదర్, సైరా నరసింహా రెడ్డి వీరిద్దరి కాంబోలో వస్తున్న రెండవ సినిమా ఇది. డైరెక్టర్ అనిల్ రావిపూడి వరుస విజయాలతో ఫుల్ జోష్ లో ఉన్నారు. రీసెంట్ గా భగవంత్ కేసరి, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలతో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకున్నాడు. దీంతో మెగాస్టార్ తో తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై కూడా అంచనాలు ఉన్నాయి .

## సైలెంట్ అయిన మీనాక్షి చౌదరి!

మీనాక్షి చౌదరి ఒకప్పుడు వరుస హిట్‌లతో జోరు మీదుండగా ఇప్పుడు సైలెంట్ అయ్యింది. ప్రస్తుతం మీనాక్షి చౌదరి నవీన్ పొలిశెట్టితో అనగనగా ఒక రాజు అనే మూవీ చేస్తోంది. ఇది తప్ప మరి ఏ సినిమా కూడా ఆమె చేతిలో లేదు. ఈ సినిమా హిట్ అయితే ఛాన్స్‌లు వచ్చే అవకాశం ఉంది. వరుస హిట్‌లతో జోరు మీదున్న మీనాక్షి చౌదరి కెరీర్ పరంగా జోరందుకోవడం లేదు. గత ఏడాది నుంచి తెలుగు, తమిళ భాషల్లో ఆరు సినిమాల్లో నటించగా రెండు సూపర్ హిట్ అయ్యాయి.ఈ ఆరు సినిమాల్లో సూపర్ స్టార్ మహేష్‌తో గుంటూరు కారం మూవీతో పాటు దళపతి విజయ్ ది గోట్ సినిమా కూడా ఉంది. అయితే ఈ మూవీస్‌లో లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సూపర్ హిట్ అయ్యాయి.గుంటూరు కారం మూవీలో మీనాక్షి సైడ్ రోల్ చేసింది. మంచి జోరు మీదుండగా ఈ రోల్ ఎందుకు చేసిందని చాలా మందికి డౌట్ వచ్చింది. త్రివిక్రమ్, మహేష్ కాంబో కావడం వల్ల సైడ్ రోల్ చేసినట్లు తెలుస్తోంది.ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం మూవీతో హిట్ కొట్టింది. ఈ సినిమా హిట్ అయినా మీనాక్షికి ఆశించిన స్థాయిలో ఛాన్స్‌లు అయితే రావడం లేదు.ప్రస్తుతం మీనాక్షి చౌదరి నవీన్ పొలిశెట్టితో అనగనగా ఒక రాజు అనే మూవీ చేస్తోంది. ఇది తప్ప మరి ఏ సినిమా కూడా ఆమె చేతిలో లేదు.ప్రస్తుతం మీనాక్షి టూర్‌కి వెళ్లింది. అక్కడ దిగిన ఫోటోస్ సోషల్ మీడియాలో షేర్ చేయగా వైరల్ అవుతున్నాయి. అయితే నవీన్ పొలిశెట్టితో చేస్తున్న మూవీ సక్సెస్ అయితే మీనాక్షికి మళ్లీ ఆఫర్లు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## మెగాస్టార్ ని ఆకాశానికెత్తిన బన్నీ

మెగాస్టార్ చిరంజీవి ఈరోజు తన 70వ పుట్టినరోజు(HBD Megastar Chiranjeevi) ను జరుపుకుంటున్నారు. దీంతో మెగా ఫ్యాన్స్ చిరు 70వ పుట్టినరోజును గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. సోషల్ మీడియా అంతా మెగాస్టార్ ఫ్యాన్ మేడ్ వీడియోలు, బర్త్ డే పోస్టర్లతో నిండిపోయింది. మరోవైపు చిరు బర్త్ డే కానుకగా 'స్టాలిన్' రీరిలీజ్ తో థియేటర్లనీ సందడిగా మారాయి. వింటేజ్ మెగాస్టార్ ని మరోసారి తెరపై చూస్తూ ఫ్యాన్స్ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా సామాన్యుల నుంచి సినీ తారల, ప్రముఖుల వరకు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.తాజాగా మెగాస్టార్ మేనల్లుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్(Allu Arjun) కూడా చిరంజీవికి బర్త్ డే విషెస్ తెలియజేస్తూ ట్వీట్ చేశారు. ''వన్ అండ్ ఓన్లీ మెగాస్టార్'' చిరంజీవికి బర్త్ డే శుభాకాంక్షలు అని తెలిపారు. అయితే ఏపీ ఎన్నికల(AP Elections) సమయం నుంచి మెగా -అల్లు ఫ్యామిలీల మధ్య విభేదాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. పైకి అంతా కలిసిపోయినట్టు ఉన్నా.. లోపల ఇరు కుటుంబాల మనస్పర్థలు వచ్చాయని టాక్. ఈ క్రమంలో అల్లు అర్జున్ మెగాస్టార్ కోసం బర్త్ డే ట్వీట్ చేయడం నెట్టింట అందరి దృష్టిని ఆకర్షించింది.







# ఘనంగా బసవన్నల పండుగ



**ఆదిలాబాద్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)** వ్యవసాయం అనే పదానికి అర్థం తెలిపే బసవన్న, రైతన్నల అనుబంధానికి నిదర్శనమే పొలాల పండగ. తెలంగాణ అంటేనే కాలానికి అనుగుణంగా జరుపుకునే పండుగలకు ప్రసిద్ధి గాంచింది. అలాంటి సంస్కృతి, సాంప్రదాయాలకు పుట్టినిల్లు అయిన ఆదిలాబాద్ జిల్లాలో పండగలకు, పబ్బాలకు చాలా ప్రత్యేకతలు ఉంటాయి. ఆ కోవలోకి వచ్చేదే శ్రావణమాసంలో చేసుకునే పొలాల అమావాస్య పండుగ. వ్యవసాయ రంగంలో ఆరుగాలం శ్రమించే అన్నదాతకు ఏడాది పాటు అండగా నిలిచే బసవన్నలు (ఎడ్లు) కు ఒక్కరోజు విశ్రాంతి ఇచ్చి, వాటిని పూజించే పండగనే పొలాల అమావాస్య పండుగ. మహారాష్ట్రలో ఎక్కువగా జరుపుకునే ఈ పొలాల పండగను మహారాష్ట్రకు ఆనుకొని ఉన్న ఆదిలాబాద్ జిల్లాలో సైతం పెద్ద ఎత్తున నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మనం జరుపుకునే ప్రతి పండుగ మన సంస్కృతి సాంప్రదాయాలను చాటిచెబుతాయని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. వ్యవసాయంలో సంవత్సరం పాటు రైతన్నకు అండగా నిలిచే ఎడ్లను పూజించే పండగ పొలాల పండుగ సందర్భంగా జైనథ్ మండలంలోని తన స్వగ్రామమైన దీపాయి గూడలో జరిగిన పొలాల వేడుకల్లో మాజీ మంత్రి పాల్గొని, కుటుంబ సమేతంగా ఎడ్లకు ప్రత్యేక పూజలు చేసి గ్రామస్తులతో కలిసి పండగ వేడుకల్లో ఉత్సాహంగా గడిపారు.

**నార్నూర్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లా ఉమ్మడి మండలంలో పొలాల అమావాస్య పండుగను రైతులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. బసవన్నలను చెరువులు, కుంటల వద్ద శుభ్రం చేసి రంగులు అద్ది, పూలతో అందంగా అలంకరించారు. సమీప ఆంజనేయస్వామి ఆలయాలకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. గ్రామ పటేల్ ఇంటి ఎదుట బసవన్నలకు ప్రత్యేక సాంప్రదాయ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతన్నలకు కానుకలు అందజేశారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం భీంపూర్ గ్రామంలో మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ పొలాల అమావాస్య వేడుకల్లో పాల్గొన్నారు. ఆదివాసి గూడెంలో బోడగ పండుగను శనివారం నిర్వహించనున్నారు.

## గఘనంగా పొలాల అమావాస్య...

**సిర్పూర్ (యు), ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)** మండలంలో శుక్రవారం రైతులు, ప్రజలు పొలాల అమావాస్యను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామలలో గల హన్మన్ ఆలయలలో రైతులు,ప్రజలు ఉదయం నుంచే పూజలు కార్యక్రమాలు నిర్వహించారు.మండల కేంద్రంలో గల హన్మన్ సాయి బాబా ఆలయంలో గ్రామ పటేల్ ఆత్రం ఆనంద్‌రావు అధ్వర్యంలో ఆత్రం నీతిన్‌కుమార్,ఆత్రం ఓంప్రకాష్,ఆత్రం గంగారాం,ఆత్రం విజయ్ కుమార్‌లు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**జైనూర్ :** మండలంలోని మారుమూల గ్రామాల్లో పొలాల పండుగను రైతులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పశువులను అలంకరించి హనుమాన్ మందిరం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. పవర్‌గూడలో పటేల్ అనక హన్మంతు, ప్రత్యేక పూజలు చేశారు.

**కెరమెరి :** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో పొలాల అమావాస్య వేడకలను రైతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులను ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో పశువులతో ప్రదక్షిణలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు.

- భక్తిశ్రద్ధలతో బసవన్నల పండుగ
- సంప్రదాయబద్ధంగా పూజలు చేసిన రైతన్నలు
- ఎడ్ల జతలకు రంగులు, సామగ్రితో అలంకరణ
- ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు.. నైవేద్యాల సమర్పణ
- నేడు తాంసిలో అధికారికంగా పొలాల పండుగ
- ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు..
- వేడుకకు హాజరు కానున్న ప్రజాప్రతినిధులు..

**కౌటాల :** మండలంలోని వీర్దండి గ్రామంలో శుక్రవారం ఘనంగా పోలాల పండగను ఘనంగా జరుపుకన్నారు. పొలాల అమావాస్య రోజున రైతులు తమకు వ్యవసాయంలో చేదోగా ఉంటున్న ఎద్దులకు ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపు చేసి ఆలయాలకు తీసుకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించడం అనవాయితీ. ఇందులో భాగంగా వీర్దండి గ్రామంలో పోలాల అమావాస్య పండగను నిర్వహించారు

## పొలాల పండుగకు సర్వం సిద్ధం

**తాంసి, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)** పొలాల పండుగకు జిల్లాలో తాంసికి ప్రత్యేకత ఉంది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నేడు అధికారికంగా నిర్వహించేందుకు సన్నద్ధమైంది. పల్లె పర్యాటకానికి చేయూతనివ్వడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పండుగ గుర్తింపు పొందేలా ఏర్పాట్లు పూర్తి చేసింది. యంత్రాంగంసహకారంతో గ్రామస్తులు సమష్టిగా ముందుకు సాగుతున్నారు. జిల్లా ఇంచార్జీ మంత్రితో పాటు ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ, ప్రముఖులకు ఇప్పటికే ఆహ్వానపత్రాలు అందజేశారు. జాతరకు జిల్లా రైతులంతా తరలిరావాలని కోరుతున్నారు.

**అన్ని ఏర్పాట్లు పూర్తి.....**

మండల కేంద్రంలో అధికారికంగా నిర్వహించను న్న వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ రాజర్షి షా ప్రత్యేక దృష్టి సారించారు. ఆద్య కళా మ్యూజియం వ్యవస్థాపకులు ప్రొఫెసర్ జయదీర్ తిరుమలరావు నేతృత్వం వహిస్తుండగా.. డీఆర్డీవో రవీందర్, జిల్లా ప ర్యాటక శాఖ అధికారి రవికుమార్ రెండు రోజులు గా దగ్గరుండి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. రైతు ల కోసం ప్రత్యేకంగా స్టాళ్లను ఏర్పాటు చేశారు. అలాగే స్థాని క కళాకారులతో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నారు.

## నేటి కార్యక్రమాలు ఇలా..

ప్రతీ ఇంటి నుంచి అలంకరించిన ఎద్దులను డప్పు చప్పుళ్ల నడుమ మధ్యాహ్నం 3గంటలకు ఆలయం వద్దకు తీసుకువస్తారు. 4గంటలకు అతిథులంతా వేదిక ప్రాంగణానికి చేరుకుంటారు. 4.30 గంటలకు గ్రామ పటేల్ ఇంటి నుంచి నైవేద్యం తీసుకువస్తారు. 5గంటలకు బసవ న్నలకు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక పూజలు చేసి తొరణం నిర్వహిస్తారు. అనంతరం రైతులు ఎద్దులతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తారు. రాత్రి వరకు సాంస్కృతిక ప్రదర్శనలు కొనసాగుతాయి.













# బెట్టింగ్ యాప్ నిర్వాహకుడి అరెస్ట్

- రూ.16.30 లక్షలు స్వాధీనం
- 38 తులాల బంగారం, 21 డాక్యుమెంట్లు కూడా
- నిందితుల బ్యాంక్ ఖాతాలు నిలిపివేత
- వివరాలు వెల్లడించిన నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల

**నిర్మల్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
జిల్లా బైంసా పట్టణ కేంద్రంగా బెట్టింగ్ యాప్‌ని ర్వహిస్తున్న ప్రధాన నిందితుడు సయ్యద్ అజాంను శుక్రవారం అరెస్టు చేసినట్టు నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ అవినాశ్ కుమార్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వివరాలను ఎస్పీ వెల్లడించారు. నిర్మల్ జిల్లాలో గత కొన్ని రోజులుగా బెట్టింగ్ జోరుగా సాగుతున్నట్టు సమాచారం రావడంతో బెట్టింగ్ కేంద్రాల నిర్వహణపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టింద న్నారు. భైంసా పట్టణంలో సయ్యద్ ఇర్ఫాన్, సయ్యద్ అజాం అనే ఇద్దరు వ్యక్తులు మీసేవ నిర్వహి స్తూ ఆల్ పాన్కాన్ యాప్ ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్టు తెలిసిం దన్నారు. దీనిపై భైంసా ఏఎస్పీ అవినాశ్ కుమార్, సీఐ గోపీనాథ్ నేతృత్వంలో పోలీస్ బృందం విచారణ జరిపింద న్నారు. బెట్టింగ్‌కు పాల్పడుతున్న సయ్యద్ ఇర్ఫాన్‌కు ముఖ్య అనుచరుడిగా ఉన్న సయ్యద్ అజాంను గుర్తించామన్నారు. వెంటనే నిందితుడిని అరెస్ట్ చేశామన్నారు. అతని వద్ద నుంచి 16.30 లక్షల నగదు, 38 గ్రాముల బంగా రం. 21 డాక్యుమెంట్లు. రెండు బంగారం బిస్కెట్లు, లక్ష రూపాయల విలువ చేసే రోల్ గోల్డ్, మూడు సెల్ ఫోన్లు, ఏటీఎం కార్డు, పాన్ కార్డ్ ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకు న్నామని తెలిపారు. వారి బ్యాంక్ ఖాతాలను స్తంభింప చేయడం జరిగిందని తెలిపారు.

**ఇప్పటికే ఎనిమిది మంది అరెస్ట్...**
అజాం వద్ద బెట్టింగ్‌కు పాల్పడ్డ పి.మణికంఠ, సీహెచ్. శివాచారి, సయ్యద్ రహిమాన్, లక్కాకుల నరేశ్, కారేగాం ప్రణయ్, చేయని కళ్యాణ్, సయ్యద్ ఇర్ఫాన్, చిట్యాల వెంకటేశ్ అనే ఎనిమిది మంది వ్యక్తులను ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్ తరలించామని తెలిపారు. నిర్మల్ జిల్లాలో ఆన్‌లైన్ బెట్టింగ్‌లను పోలీస్ శాఖ కఠినంగా నియంత్రిం చేందుకు చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. బెట్టిం గ్‌కు పాల్పడ్డా, పెట్టుబడులు పెట్టిన చట్టరీత్యా నేరమన్నారు. బెట్టింగ్ సూత్రధారైన సయ్యద్ అజాంకు గతంలో కూడా నేర చరిత్ర ఉందని ఎస్పీ తెలిపారు. బెట్టింగ్ నిర్వహించడం చట్టరీత్యా నేరమని, దానికి ఎవరు పాల్పడినా వారిపై పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బెట్టింగ్ యాప్‌లో పెట్టుబడులు పెట్టి ఇప్పటికే చాలామంది నష్టపోయారని, అటువంటి యాప్‌లకు ప్రజలు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. కేసులు ఛేదించిన ఏఎస్పీ అవినాశ్ కుమార్, సీఐ గోపీనాథ్, పోలీస్ సిబ్బంది రేవంత్‌రావు, బాలాజీ, ప్రమోద్, క్రాంతి కుమార్‌లను ఎస్పీ అభినందించారు.

## జిల్లాకు చేరుకున్న పర్యావరణహిత సంచులు

**మంచిర్యాల, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో సెప్టెంబర్ నెల రేషన్ లబ్ధిదారులకు అందించే సన్న బియ్యంతో పాటు అభయహస్తం పేరిట పర్యావ రణహిత సంచులు అందజేసేందుకు సంబంధిత శాఖ అధికారులు సిద్ధమవుతున్నారు. మంచిర్యాల జిల్లాలోని ఏడు ఎంఎల్ఎస్ పాయింట్లకు ఇప్పటికే సంచులు చేరు కున్నాయి. మంచిర్యాల ఎంఎల్ఎస్ పాయింట్ కు 81, 842 బ్యాగులు రాగా లక్షెట్టిపేటకు 47,165, బెల్లం పల్లికి 35,674, తాండూరుకు 18,065, చెన్నూరుకు 23,364, కోటపల్లి ఎంఎల్ఎస్ పాయింట్ కు 12, 996 బ్యాగులు చేరాయి. మొత్తం ఇప్పటి వరకు 2, 19,996 బ్యాగులు చేరుకున్నాయి. వీటిని ఈ నెలాఖ రులోగా ఉన్నతాధికారులు కేటాయించిన మేరకు 423 రేషన్ దుకాణాలకు సరఫరా చేయనున్నారు.




## బాసరలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

**ముథోల్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయంలో శ్రావ ణమాసం చివరి శుక్రవారం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజలు 150 మంది మహిళా భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఆన్‌లైన్‌లో యువతికి వేధింపులు

**మందమర్రి, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
మందమర్రి పట్టణానికి చెందిన ఒక యువతి, ప్రస్తుతం ఇంటి నుండి (వర్క్ ఫ్రమ్ హెూమ్) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ఆమెకు మార్చి 2025 నుంచి గుర్తుతెలియని వ్యక్తి ఒక నకిలీ ఈమెయిల్ ఐడి సృష్టించి, ఆమె స్నేహితులను ట్యాగ్ చేస్తూ, పదేపదే అసభ్యకరమైన, అశ్లీలమైన సందేశాలు పంపుతూ తీవ్రంగా వేధించడం ప్రారంభించాడు. ఈ వేధింపులు రోజు రోజుకు ఎక్కువవడంతో బాధితురాలు తేది 07.06.2025 నాడు మందమర్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితు రాలి ఫిర్యాదు మేరకు మందమర్రి ఎస్సై రాజశేఖర్ ఐటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, నకిలీ ఈమెయిల్ ఐడీ మూలాలను గుర్తించి, ఈ నేరానికి పాల్పడింది హైదరాబాద్‌కు చెందిన నెల్లి నిఖిల్ బాబు అని నిర్ధారించారు. శుక్రవారం రోజున నిందితుడిని హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకుని మందమర్రికి తరలించింది. విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ శశిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బాధితురాలు గతంలో హైదరాబాద్‌లో పనిచేస్తున్నప్పుడు నిందితుడు నిఖిల్ బాబు ఆమె సహెూద్యోగి. అతను బాధితురాలిని ప్రేమిస్తున్నానని చెప్పగా, ఆమె తిరస్కరించింది. ఆ కోపంతో ఆమె పై పగ పెంచుకుని, ఆమె ప్రతిష్టకు భంగం కలిగించాలనే దురుద్దేశంతో ఈ నీచమైన చర్యకు పాల్పడ్డాడు. ఎటువంటి ఆన్‌లైన్ వేధింపులు ఎదురైనా ఏమాత్రం ఆలస్యం చేయకుండా, భయపడకుండా వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో లేదా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని చెప్పారు.




## జీవో 28 రద్దు చేయాలి

**ఆదిలాబాద్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
జీవో 28 రద్దు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 24న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీఆర్ టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆడే నూర్ సింగ్, నర్రా నవీన్ యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సం ఘ భవనంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ఏర్పడితే రాష్ట్రంలో ఉ ద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన కోరికలన్నీ నేరవేరు తాయని ఎన్నో కలలు గన్నామన్నారు. అయితే నాడు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం 20 రోజుల్లోనే ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆశలపై నీళ్లు చల్లిందన్నారు. ఓపీఎస్ ర ద్దు చేస్తూ జీవో 28 జారీ చేసిందన్నారు. ఈ జీవో రద్దు కోసం తలపెట్టిన నిరసన కార్యక్రమంలో జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులంతా హాజ రై విజయవంతం చేయాలని కోరారు. ఇందులో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు విఠల్ గౌడ్, కనక అభిమాన్, రాష్ట్ర కార్యదర్శి ఆర్.మోహన్ సింగ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు దాసరి బాబన్న, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై ఆందోళన చేస్తాం

**కాగజ్‌నగర్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
సిర్పూర్ నియోజకవర్గంలో ఒకవైపు యూరియా కొరత.. మరోవైపు పోడు భూముల సమస్యతో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. తమ సొంత నిధులతో బట్టు పల్లి- రహదారి నిర్మాణం పూర్తి చేసినట్లు చెప్పారు. శు క్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడా తూ.. తమ హయంలో రైతులకు యూరియా, పోడు భూముల సమస్య లేకుండా చర్యలు తీసుకున్నట్లు వివ రించారు. రైతులు సమస్యలతో ఇబ్బంది పడుతుండగా వారిని పట్టిం చుకోకుండా పలువురు నాయకులు దీక్షల పేరిట డ్రామాలు చేస్తున్నట్లు ఆరోపించారు. యూరి యాను పంపిణీ చేయాలని లేని పక్షంలో రైతుల ఆధ్వ ర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



## రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.వి. రమేష్

**ఆసిఫాబాద్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**
రక్తదానం చేయడం బాధ్యతగా తీసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.వి. రమేష్ తెలిపారు. ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని బ్రహ్మ కుమారి ఈశ్వ రియ విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభు త్వ ఆసుపత్రి లో నిర్వహించిన రక్తదాన శిబిర కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, సీనియర్ సివిల్ జడ్జి యు వరాజ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్, జిల్లా వైద్యాధికారి సీతా రాం, ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి మాట్లాడుతూ రక్తదానం మనిషి మాత్రమే చేయగలడని అన్నారు. ఒకరు చేసిన రక్తం ముగ్గు రికి ఉపయోగపడుతుందని, ప్రపంచంలో ప్రతి మూడు నిమి షాలకు ఒకరికి రక్తం అవసరం పడుతుందన్నారు. అనం తరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం బాధ్య తగా తీసుకోవాలన్నారు. ఎవరికివారుగా సంబంధం లేదన్న ట్టు వ్యవహరిస్తే గ్రహీతలకు ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తం ఇవ్వడానికి అరులేనని



తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి యువరాజ మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఉచిత న్యాయం అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు దీనికోసం పేద ప్రజలు నేరుగా లీగల్ సర్వీస్ సెంటర్‌ను సంప్రదించవచ్చన్నారు. ప్రభుత్వ నూతనంగా మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని, దేశవ్యాప్తంగా 90 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమం కొనసాగుతుందన్నారు. జిల్లా వైద్యాధికారి సీతారాం మాట్లా డుతూ జిల్లాలో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్‌లలో రెండు బ్లడ్ బ్యాంక్‌లు ఉన్నాయని, జైనూర్‌లో మరొకటి ఏర్పాటు చేయ డానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. కార్యక్రమంలో పోలీసులు, వైద్య సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# గోండు గూడెం గుండెను తట్టిన మీనాక్షి నటరాజన్

- ఏఐసీసీ ఇంచార్జీ ఆకస్మిక పర్యటనతో కాంగ్రెస్‌లో అలజడి
- బిత్తరబోయిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు
- హంగు, ఆర్భాటం లేకుండా.. సాదాసీదాగా కార్యకర్తగా ఆదివాసీ గూడెం సందర్శన
- సమాకా గ్రామంలో ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా..!
- గ్రామంలో శ్రమదానం
- పథకాలు అందని వారితో కలిసి వెళ్లి ప్రజావాణి
- ప్రజా ఫిర్యాదుల బహిరంగ విచారణ
- క్షేత్రస్థాయి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మీనాక్షి నటరాజన్

**(ప్రభాత సమాచారం ప్రత్యేక ప్రతినిధి)**

మీనాక్షి నటరాజన్.. నిరాడంబరతకు ఆమె నిలువెత్తు నిదర్శనం.. అఖిల భారత కాంగ్రెస్ నాయకురాలైన ఆమె తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జిగా వ్యవహారిస్తున్నారు.. అయిన సాధారణ కార్యకర్తగానే తనకు తాను భావిస్తారు. సాధారణ దుస్తుల్లో కనిపించే గొప్ప గాందేయవాది.. ప్రజలతో మమేకమై పార్టీ పటిష్టతకు రేయింబగళ్లు శ్రమించే నాయకురాలు.. ఉన్నట్టుండి ఆమె ఎవరికి సమాచారం ఇవ్వకుండా, ఎవరీ సహాయం ఆశించకుండా శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు.ఎలాంటి ఆర్భాటం లేకుండా జిల్లాకు వచ్చిన ఆమె జిల్లా కాంగ్రెస్ నాయకులను అయోమయంలో పడేశారు. ఆదిలాబాద్ నుంచి నేరుగా ఇంద్రవెల్లి మండలం లోని సమాకా గ్రామానికి చేరుకొన్న మీనాక్షి నటరాజన్ గ్రామస్థులతో మమేకమై ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరుపై గ్రామస్థులతో చర్చించారు. తనతో పాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 40మంది సభ్యులు గల ఆర్.టి.ఐ బృందం కూడ పథకాల అమలు తీరు, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలను ఆరా తీశారు.క్షేత్రస్థాయిలో పేదలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు పేదలందరికీ చేరుతున్నాయా లేదా అంటూ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు, రుణమాఫీ, పోడు భూముల పట్టాలు, పెన్షన్ల గురించి మీనాక్షి క్షుణ్ణంగా ఆరా తీశారు. జాబితా ప్రకారం కొందరికి పథకాలు లబ్ధి చేకూరడం లేదని తెలిసి వారిని వెంట బెట్టుకొని ఇంద్రవెల్లి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి–ప్రజా ఫిర్యాదుల బహిరంగ విచారణలో సమాకా గ్రామ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆరు గ్యారెంటీ పథకాలు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా, పారదర్శకంగా అమలు పరచాలని సూచించారు. అయితే మీనాక్షి నటరాజన్ ఆకస్మికంగా ఎవరికి తెలియకుండా అదిలాబాద్ జిల్లాలో పర్యటించడం సర్వత్రా చర్చనీయాంశం కాగా, అధికార యంత్రాంగంలోనూ కలవరం రేపింది. మీనాక్షి అతి సాధారణ కార్యకర్తలా ఎవరికీ తెలియకుండా గురువారం రాత్రి ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. రాత్రి టీటీడీసీలో బస చేసిన ఆమె శుక్రవారం ఉదయం తన దినచర్యలో భాగంగా పరిసరాల్లో పేరుకుపోయిన గడ్డి, చెత్త స్వయంగా తొలగించి తన బాధ్యతగా శ్రమదానంలో పాల్గొన్నారు. అంతటితో ఊరుకోకుండా బస చేసిన గదుల్లోని బాత్రూం టాయిలెట్లను బాత్ రూమ్, టాయిలెట్లను స్వయంగా శుభ్రపరచారు. ఆమె రాక విషయం తెలుసుకున్న పార్టీ నేతలు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు చేరుకోగా వారితో మాట్లాడేందుకు ఇష్టపడలేదు.ఇంద్రవెల్లి మండలం సమాక గ్రామానికి చేరుకొని వివిధ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు ఎలా చేరువవుతున్నాయనే విషయంలోఆరా తీశారు.








## పేదలకు సన్న బియ్యం అందిస్తున్న

# ఘనత ప్రజా ప్రభుత్వానిది

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**ఇంద్రవెల్లి, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఇంద్రవెల్లి మండలంలోని ఈశ్వర్ నగర్ గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో 20 లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంబించడంతో పాటు 97 వేలు గొర్రెల షెడ్డు భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటిలను పక్కగా అమలు చేస్తుందని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు 5లక్షల ఇందిరమ్మ ఇండ్లు, మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, రూపాయి 500 వందలకే గ్యాస్, మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు, రైతులకు 2లక్షల వరకు రుణమాఫీ,నూతన రేషన్ కార్డులు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదని తెలిపారు. బిఆర్ఎస్ 10 ఏళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ పీడీ రవీందర్,ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం, పిఆర్ ఏఈ రమేష్, మాజీ సర్పంచ్ శారద, ఏపీఓ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి జహీర్, ఇంద్రవెల్లి మాజీ సర్పంచ్ సుంకటరావు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సోమోరే నాగోరావు, సీనియర్ నాయకులు మీర్జా యాకూబ్ బెగ్, ఎండి మసూద్, గోపాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 49 శాశ్వత రద్దుకు పోరాటం

**కాగజ్‌నగర్, ఆగస్టు 22 (ప్రభాత సమాచారం)**




జీవో 49 శాశ్వత రద్దుకు పోరాటం చేస్తామని బీజేపీ శాసన సభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. జీవో49ను పూర్తిగా రద్దు చేయాలని ఐదు రోజులుగా ఎమ్మెల్యే హరీష్‌బాబు చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షను బీజేపీ శాసన సభ పక్ష నేత మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కె.వెంకట రమణ రెడ్డి(కామారెడ్డి), రాకేష్‌రెడ్డి(ఆర్మూర్), పాయల శంకర్(ఆదిలాబాద్) శుక్రవారం నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆరోగ్యం క్షీణిస్తుండడంతో పార్టీ అధిష్ఠానంతో మాట్లాడామని అన్నారు. ఇక్కడి కార్యకర్తల అభీష్టం మేరకు దీక్షను విరమింపజేశామని తెలిపారు. ఎమ్మెల్యే పాయుల శంకర్ మాట్లాడుతూ జీవో 49 రద్దు, పోడు సమస్యపై ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఎమ్మెల్యే వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తోందని విమర్శించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శులు మల్లికార్జున్, ధనుంజయ్, ఆసిఫాబాద్ మాజీ జడ్పీటీసీ సభ్యుడు నాగేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షుడు ఆర్మీశివ కార్యకర్తలు పాల్గొన్నారు.

**బంద్ ప్రశాంతం..**

ఎమ్మెల్యే చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షకు మద్దతుగా బీజేపీ నాయకులిచ్చిన పిలుపు మేరకు కాగజ్‌నగర్‌లో శుక్రవారం బంద్ ప్రశాతంగా ముగిసింది. ఈ సందర్భంగా పలు దుకాణాలు స్వచ్చందంగా మూసి వేశారు. అలాగే ప్రయివేటు పాఠశాలలు కూడా బంద్ పాటించాయి. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పట్టణణలో బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం మార్కెట్‌లో తెరిచి ఉన్న పలు దుకాణాలను బంద్ చేయించారు. ఈ విషయంలో ఇద్దరు వ్యాపారుల మధ్య చిన్న పాటి ఘర్షణ ఏర్పడింది. అక్కడే ఉన్న పోలీసులు సముదాయించి ఇరువర్గాలను పంపించేశారు. కాగా పోడు సమస్యను పరిష్కరించక పోవడం జీవో 49ని పూర్తిగా రద్దు చేయక పోవటాన్ని నిరసిస్తూ కాగజ్‌నగర్‌లో బీజేపీ నాయకులు ఎమ్మెల్యే నివాసం ఎదుట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.